విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

గురువారం 14 నవంబరు 2024 8 పేజీలు

ఉప సభాపతిగా కనుమూరి

విశాలాంధ్ర - ఉండి : రాష్ట్ర శాసనసభ ఉప సభాపతిగా ఉండి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు నియమితులయ్యారు.

ఈ నేపథ్యంలో పశ్చిమకు తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి పదవులను కట్టబెట్టిందని ప్రచారం జోరుగా సాగుతోంది. ఏపీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్‌గా మంతెన రామరాజు, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్‌గా వేగేశ్న కనకరాజు సూరి, అసెంబ్లీ ఉప సభాపతిగా కనుమూరి రఘురాం కృష్ణంరాజు నియామకం పట్ల క్షత్రియ సామాజిక వర్గం హర్షం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ ప్రజలే కాకుండా జిల్లా ప్రజలు సైతం కనుమూరి నియామకం పట్ల తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి అభినందనలు తెలిపారు.

సహకార... ఎన్ని కలలేనా?

- ఎన్నికలపై ఆసక్తి చూపని ప్రభుత్వం
- త్రిసభ్య కమిటీల కొనసాగింపునకు కసరత్తు
- ఐదేళ్లుగా అధికారుల చేతిలో సొసైటీల నిర్వహణ

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: రైతుల ప్రయోజనాలే పరమావధిగా సొసైటీలు పనిచేయాలి. ఇందుకు గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చింది. రైతులకు, సొసైటీలకు మధ్య దూరం పెంచే నిర్ణయాలతో సరిపెట్టింది. సొసైటీలకు ఎన్నికలు నిర్వహించకుండా దొడ్డిదారిన కమిటీలను నియమిస్తూ కాలయాపన చేసింది. ఏలూరు జిల్లాలో 159 సహకార సంఘాలు ఉన్నాయి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తుందని రైతులు ఆశించారు. ఈ క్రమంలో గత ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీలు రాజీనామా చేశాయి. సొసైటీ ఎన్నికలను నిర్వహించేందుకు

కూటమి ప్రభుత్వం కూడా ఆసక్తి చూపడం లేదన్న వాదన రైతుల నుంచి వినిపిస్తోంది. ఈ మేరకు కమిటీలను నియమించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని సమాచారం. సొసైటీ ఎన్నికలకు సంబంధించి సభ్యులను గుర్తించాల్సి ఉంది.ఈ ప్రక్రియలో జాప్యం జరిగే అవకాశం ఉండడంతో కొత్త ఓటర్ల జాబితాలు రూపొందించే వరకు ప్రత్యేక పాలన కొనసాగించాలని కూటమి ప్రభుత్వం యోచిస్తున్నట్లు సహకార వర్గాలు పేర్కొంటున్నాయి.దీంతో కొంతకాలం ఎన్నికలు వాయిదా పడినట్లేనన్న ప్రచారం జరుగుతోంది. సొసైటీల నిర్వహణ ప్రస్తుతం అధికారుల చేతిలో ఉంది. ముగ్గురు,లేదా ఐదుగురు అధికారులను సొసైటీలకు నామినేట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ముగ్గురా.. ఐదుగురా..అన్న అంశంపై ఇంకా స్పష్టత రాలేదు.

2019 నుండి అధికారుల చేతుల్లోనే సహకార సొసైటీలు

సహకార సంఘాలకు చివరిలో 2013లో ఎన్నికలు జరిగాయి.ఆ తర్వాత 2018లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అప్పట్లో టిడిపి ప్రభుత్వం అధ్యక్షుల పదవీ కాలాన్ని 2019 వరకు పొడిగించింది. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా సొసైటీలలో ప్రత్యేక పాలన ఏర్పాటు చేసింది.వైసీపీ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా ఆరు నెలలకు ఒకసారి త్రిసభ్య కమిటీల పదవీ కాలాన్ని పొడిగిస్తూ వచ్చింది.

ఇష్టారాజ్యంగా కమిటీలు

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని కొన్ని సహకార సంఘాలలో త్రిసభ్య కమిటీలు ఇష్టారాజ్యంగా వ్యవహరించారన్న విమర్శలు ఉన్నాయి. కొన్ని చోట్ల రైతులను ఇబ్బందులకు గురిచేశాయి. రాజకీయ కారణాలతో ఎప్పటినుంచో పనిచేస్తున్న ▶మిగతా 2లో..

పూర్తి ఆయకట్టుకు సాగునీరు

జిల్లా సాగునీటి సలహా మండలి తీర్మానం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లాలో గోదావరి తూర్పు డెల్టా, పిఠాపురం బ్రాంచి కెనాల్, ఏలేరు రిజర్వాయర్ వ్యవస్థల క్రింద 2024-25 రబీ సీజనులో ఫసలీ-1434 పంటలకు పూర్తి ఆయకట్టుకు సాగునీరు సరఫరా చేసేందుకు జిల్లా సాగునీటి సలహా మండలి తీర్మానించింది. బుధవారం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో కాకినాడ జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ జి.శ్రీనివాస్ గోదావరి, ఏలేరు ఇరిగేషన్ వ్యవస్థలలో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వ

పరిమాణాలను వివరించి, ఈ వ్యవస్థల క్రింద పూర్తి ఆయకట్టులకు రబీ సీజనులో సాగునీరు అందించేందుకు తగిన నిల్వలు ఉన్నాయని తెలియజేశారు. ఈ మేరకు గోదావరి తూర్పు డెల్టా పరిధిలోని 1,05,341 ఎకరాలు, పిఠాపురం బ్రాంచి కెనాల్ క్రింద 32,507 ఎకరాలు, ఏలేరు రిజర్వాయర్ క్రింద 53,017 ఎకరాలు వెరసి 1,90,865 ఎకరాల ఆయకట్టుకు రబీ సాగునీరు అందించేందుకు ఆయన ప్రతిపాదించగా జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారు. వచ్చే డిశంబరు 1 నుండి ప్రారంభమయ్యే రబీ సీజనులో ఈ ఆయకట్టుల రైతులు డిశంబరు-31వ తేదీ నాటికి నాట్లు వేసుకుని, 2025 మార్చి 31లోగా ▶మిగతా 2లో..

ఎన్నికల నియమావళి పాటించాలి

- ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణకు 20 పోలింగ్ కేంద్రాలు
- గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు: తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎన్నికల నియమావళిని ప్రతిఒక్కరూ విధిగా పాటించాలని కలెక్టర్ కె. వెట్రిసెల్వి సూచించారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో

బుధవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ▶మిగతా 2లో..

గంధంను గెలిపించండి : ఎస్టీయూ

విశాలాంధ్ర - కాకినాడ : ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి గంధం నారాయణరావును గెలిపించాలని ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు ఎల్.సాయి శ్రీనువాసు పిలుపునిచ్చారు. ఎస్టియు, ప్రజాస్వామికవాదులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రయివేటు స్కూల్స్, కళాశాలలు వివిధ ప్రజాసంఘాలు బలపరిచిన గంధం నారాయణ రావును గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ సందర్భంగా స్థానిక క్లబ్ ఆవరణలో ఉపాధ్యాయ సంఘాలు, ప్రయివేటు పాఠశాలల, కళాశాలల ప్రతినిధుల సమావేశం సాయి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు, ప్రయివేట్ స్కూల్ యూనియన్ అధ్యక్షులు టికె విశ్వేశార రెడ్డి, చలపతి, శివ ప్రసాద్, శ్రీనివాస్, దొరబాబు డానియల్ బాబు, డిగ్రీ కళాశాల అధ్యక్షులు ప్రసాద్

తదితరులు ప్రసంగించారు. సాయి మాట్లాడుతూ ఎస్టీయూ వల్లే రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెరిగాయని గుర్తు చేశారు వారి జీవితాల్లో వెలుగులు నింపాలని వారిని రెగ్యులర్ చేయాలని పోరాటం చేస్తున్నామని అన్నారు. ఎంఎల్సీ అభ్యర్థి గెలుపు కోసం ఉపాధ్యాలు అందరూ సైనికుల్లా పనిచేయాలన్నారు.

ఇసుక సరఫరాలో పారదర్శకంగా వ్యవహరించాలి

కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : మరీ అంత అమాయకంగా వ్యవహరించవద్దు, ఇసుక ర్యాంపు వద్ద లోడింగ్ చార్జీల వసూళ్ల విషయంలో అక్కడ విధుల్లో ఉన్న గ్రామ రెవెన్యూ అధికారి ప్రదీప్ వ్యవహార శైలి పై జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ప్రశ్నించారు. బుధవారం స్థానిక ధవళేశ్వరం గాయత్రి ర్యాంపు, వేమగిరి తదితర ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించారు. అక్కడ వినియోగదారులతో, లారీ డ్రైవర్లు తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ ఇసుక సరఫరా విధానం లో అధిక మొత్తంలో ఖర్చులు వసూళ్లు పై వినియోగదారులు, లారీ డ్రైవర్లు ఇచ్చిన ఫిర్యాదులను రికార్డు చెయ్యాలని అక్కడి సిబ్బందిని ఆదేశించినట్టు తెలిపారు.

ఇసుక సరఫరా విధానంలో అత్యంత పారదర్శకతతో వ్యవహరించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న డి సిల్టేషన్ పాయింట్స్ వద్ద టన్ను ఇసుక ఖర్చు కింద రూ.229 మేర నిర్ణయించినట్టు తెలిపారు. వాహనంలోకి ఇసుక లోడింగ్ ఖర్చు కూడా వినియోగదారులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ క్రమంలో హేతుబద్ధత కలిగి ఖర్చుల నిమిత్తం చెల్లింపులు ▶మిగతా 2లో..

ఎర్రకాలువ ఆధునీకరణకు రూ. 100 కోట్లు కేటాయించండి



విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం:ఎర్రకాలువ సమస్యను శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అసెంబ్లీలో ప్రస్తావించారు. ఎర్రకాలువ ఆధునీకరణకు గట్లు పటిష్టపరచడానికి 100 కోట్ల నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. తాడేపల్లిగూడెం తణుకు నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో వేలాది ఎకరాలు ఎర్రకాలుముంపు వల్ల మునిగిపోతూ ఏటా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చేతికి వచ్చిన పంట ఎర్ర కాలువ ముంపు వల్ల రైతుల నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . 2019 నుంచి 2024 వరకు ఎర్ర కాలువ గండ్లు అలా గాలికి వదిలేసారని వీటి ఆధునీకరణకు నిధులు అవసరమని కోరారు. తెలంగాణలో ఖమ్మం జిల్లా నుంచి ఆంధ్రప్రదేశ్లో భీమవరం వరకు ఎనముదురు కాలువగా మారి 185 కిలోమీటర్ల పొడవులో రైతులకు మేలుతో పాటు ముంపు కూడా గురవుతున్న ఎర్ర కాలువ శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎంపీకి వినతి పత్రం అందజేత

విశాలాంధ్ర - కుక్కునూరు: ఏలూరు క్యాంపు కార్యాలయంలో ఎంపీ పుట్టా మహేష్ ను బుధవారం కుక్కునూరు మండల తెదేపా శ్రేణులు కలిసి సమస్యల పై వినతి పత్రం అందజేశారు. మండలంలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతుల సమస్య పరిష్కరించాలని ఎంపీని కోరారు.

మృతి చెందిన మృతదేహాలకు కుక్కునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే పోస్టుమార్టం చేసే సదుపాయం కూడా కల్పించాలని కోరారు. త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎంపీని కలసిన వారిలో తెదేపా కుక్కునూరు మండల అధ్యక్షుడు ములి శెట్టి నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ పిచ్చుక రాజు,ఉపాధ్యక్షులు మధుర వెంకటరమణ, రమణరాజు, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-పాలకోడేరు : మండల వ్యాప్తంగా ఈ ఖరీఫ్ సీజన్లో 10,500 ఎకరాల్లో వరి సాగు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి వి. నారాయణరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి మండలంలోని గరగపర్రు,కొండేపూడి, విస్సాకోడేరు తదితర గ్రామాలలో కోతలు ప్రారంభమైనట్టు, ధాన్యం కొనుగోలు నిమిత్తం మండలంలోని 12 రైతు భరోసా కేంద్రాలలో సుమారు 1,20,000 కూని సంచలన అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. బుధవారం గరగపర్రు గ్రామంలో రైతు సేవా కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు ప్రారంభించి మిల్లుకు తరలించడం జరిగిందన్నారు. అదేవిధంగా మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో ధాన్యం కొనుగోలుకి సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. ఈ సంవత్సరం రైతు తనకు కావలసిన రైస్ మిల్లు కు ధాన్యం అమ్ముకొనుటకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. రైతు సోదరులందరూ తమ ధాన్యాన్ని నిర్దిష్ట ప్రామాణికం ప్రకారం సిద్ధం చేసుకుని గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని కోరారు.

పారదర్శకంగా వ్యవహరించాలి

(1వ పేజీ తరువాయి)

జరపాలని కోరారు. ఇదే క్రమంలో ఖర్చులను ఇష్టానుసారంగా నిర్ణయించ రాదని స్పష్టం చేశారు. బోట్స్ మ్యాన్ సొసైటీ సభ్యులు ఇసుక త్రవ్వకం జరిపి ఒడ్డుకు చేర్చడం జరుగుతుందని, అక్కడ నుంచి లారీలలోకి ఆ లోడింగ్ చేయనున్నట్టు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎమ్ ప్యానల్ అయిన బోట్స్ మ్యాన్ సొసైటి ఓపెన్ రీచ్ ల వారీగా ఖర్చుల వివరాలు ప్రకటించినట్టు తెలిపారు. ఫిర్యాదు నమోదు కోసం జిల్లాలో స్థాయిలో 1800-425-540 , రాజమండ్రి డివిజన్ పరిధిలో 0883- 2442344 నెంబర్లు అందుబాటులో ఉంచామన్నారు. కలెక్టర్ వెంట ఎడి మైన్స్ డి.ఫణి భూషణ్ రెడ్డి , ఇతర అధికారులు, రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నియమావళి పాటించాలి

(1వ పేజీ తరువాయి)

మాట్లాడుతూ డిశంబరు 5వ తేదీన నిర్వహించే తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 20 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు 2,659 మంది ఓటర్లుగా నమోదు అయ్యారన్నారు. నామినేషన్ల స్వీకరణకు ఈనెల 18వ తేదీ వరకు గడువు ఉన్నందున ఇంకా ఆనాటికి మరిన్ని ఓటర్లు చేరే అవకాశం ఉందన్నారు. సాధారణ ఎన్నికలు మాదిరిగానే ఈ ఎన్నికలు కూడా ఎన్నికల నియమావళి అమల్లో ఉంటుందని ఈ దృష్ట్యా ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరుగకుండా ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు .ఎన్నికల నియమావళికి సంబంధించి ఏమైనా ఉల్లంఘన జరిగితే సంబంధిత ఎంసిసి నోడల్ అధికారులను సంబంధిత ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్ల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, నెరుసు నెలరాజు(బిజెపి),ఆర్. సత్యనారాయణ(ఆమ్ ఆద్మీ), డిఎన్ విడి ప్రసాద్ పి.ఆదిశేషు(సిపిఎం) యు. బాలానందం, ఎస్.అచ్యుత్ బాబు, పి.వి.ఎన్. మూర్తి(టిడిపి), పాల్గొన్నారు.

సాగునీరు

(1వ పేజీ తరువాయి)

పంటలను పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. రబీ పంటలకు నీటి విడుదలలోపు జిల్లాలోని సాగునీటి వ్యవస్థల పటిష్టీకరణ కొరకు 6 కోట్ల నిధులతో మంజూరు చేసిన పనులన్నిటినీ పూర్తి చేసి, బిల్లులు ఆమోదం కొరకు సమర్పించాలని ఇరిగేషన్ అధికారు లను ఆదేశించారు.

రానున్న వేసవిలో త్రాగు నీటి ఎద్దడి తలెత్తకుండా జిల్లాలోని సమ్మర్ స్టోరేజిలన్నింటిని డిశంబరులో ఒకసారి, మార్చిలో మరోసారి పూర్తి స్థాయికి నింపాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. ఇటీవల ఎదురైన వరదల సందర్భంగా సాగునీటి వ్యవస్థలను సమర్ధవంతంగా కాపాడి, రబీ పంటలకు ఇబ్బంది లేకుండా సాగునీటిని నిల్వలను నిలిపినందుకు ఇరిగేషన్ అధికారులు అందరినీ జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.

ఈ సమావేశంలో కాకినాడ ఆర్డిఓ ఎస్ మల్లిబాబు, పెద్దాపురం ఆర్డిఓ కె శ్రీరమణి, పోలవరం ఎల్ఎంసి ఎస్ఈ పి ఏసుబాబు, ఏలేరు ఇరిగేషన్ డివిజన్ ఈఈ జి శేషగిరిరావు, వ్యవసాయ శాఖ జెడి ఎన్ విజయ కుమార్, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, మత్స్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికలేనా?

(1వ పేజీ తరువాయి)

ఉద్యోగులను తొలగించి వారి స్థానంలో కొత్తవారిని నియమించుకున్నాయి. త్రిసభ్య కమిటీలు ప్రభుత్వ ఉత్తర్వులను తుంగలో తొక్కి అక్రమ మార్గంలో ఉద్యోగులను నియమించు కున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఆయా నియామకాలకు పాత తేదీలను నమోదు చేసుకుని మినిట్స్ రాసుకున్నట్లు సమాచారం. ఎన్నికలు లేకపోవడంతో తాత్కాలిక కమిటీలు పలు అక్రమాలకు పాల్పడ్డాయన్న విమర్శలు ఉన్నాయి.పంట రుణాలు మంజూరులో కూడా రాజకీయంగా కమిటీలు ఇబ్బందులకు గురిచేసినట్లు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అంతుచిక్కని వ్యాధితో నాటుకోళ్లు మృతి

-ఆందోళనలో పెంపకందారులు

విశాలాంధ్ర- లింగపాలెం: లింగపాలెం మండలంలోని పలు గ్రామాలలో నాటు కోళు హఠాత్తుగా మృత్యువాతకు గురవుతున్నాయి. ధర్మాజీగూడెంలో రెండు రోజులుగా ఆరోగ్యంగా ఉన్న నాటు కోళ్లు పెద్ద సంఖ్యలో మృతి చెందటంతో పెంపకపు దారులు ఆందోళన చెందు తున్నారు. నాటు కోళ్లు ఎందువల్ల మృతి చెందు తున్నాయో అర్థం కాక పెంపకపు దారులు అయోమయానికి గురవుతున్నారు. ఆరోగ్యంగా ఉన్న పుంజులు,గుడ్లు పెట్టే పెట్టలు క్షణాల్లో అంతు బట్టని వ్యాధితో మృతి చెందుతున్నాయి.

వేములపల్లిలో నాటు కోళ్లు పెంచే ఒక వ్యక్తికి చెందిన కోళ్లు మృతి చెందడంతో లక్షలాది రూపాయలు మేర నష్టాల పాలయ్యాడు. కోళ్లకు సోకుతున్న వ్యాధిని గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సంబం ధిత వైద్యులను నాటు కోళ్ల పెంపకపు దారులు కోరుతున్నారు.

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర.
సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్సి272501

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీ కన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలకు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా సంబంధిత నోటీసులో పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా ఈ కింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనల 9తో చదివే సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు ఈ కింద వివరించిన షెడ్యూల్ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది.
ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని,ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా ఈ కింద పేర్కొన్న మొత్తం బకాయి మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటి కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ బ్రాంచ్ చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత , హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. సం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎక్కౌంట్ సం.	డిమాండ్ నోటీసు తేదీ మొత్తం బకాయి	ఆస్తి యొక్క వివరాలు	స్వాధీనత రకం & తేదీ
1	ఆర్ సురేష్, కొండమ్మ రుద్ర, రుద్ర సంతోషి మాత, రుద్ర కొండయ్య LP0000000084267 HL0000000081866	20-జులై-24 15-జులై-24 నాటికి రూ.1363348/- & రూ.757976/-	ఆంధ్రప్రదేశ్-534302, పశ్చిమగోదావరి జిల్లా, నిడదవోలు, జీడిగుంట, నిడదవోలు సబ్ జిల్లా, జీడిగుంట గ్రామం మరియు గ్రామ పంచాయతీ, పాత ఆర్.ఎస్.నం.15/7, కొత్త ఆర్.ఎస్.నం. 15/7సి, సబ్ డివిజన్ 2-7/2. ఆస్తి విస్తీర్ణం: 290 చదరపు గజాలు.	లాంఛన స్వాధీనత స్వాధీనత తేదీ: 08-నవంబరు-2024

తేదీ: 14.11.2024
ప్రదేశము: రాజమండ్రి
అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా అంద్రాజు

విశాలాంధ్ర - కలిదిండి: రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్‌లో డైరెక్టర్ గా అంద్రాజు శ్రీనివాసరావును నియమించడం శుభ పరిణామమని టిడిపి మండల అధ్యక్షులు పోకల జోగిరాజు అన్నారు. బుధవారం

స్థానిక మార్కెట్ యార్డులో టిడిపి, కూటమి నాయకులు శ్రీనివాసరావుకు శాలువా లు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపిలో కష్టపడి పని చేసిన వారిని గుర్తించి వివిధ హోదాలలో సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ లో డైరెక్టర్ గా నియమితులైన జె. ఎస్ మాల్యాద్రి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస చౌదరి, బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ చక్రవర్తి, ముద్దం భోగేశ్వర రావు, కోకా బుగ్గయ్య (తాతాజీ) నాగిడి వీరబ్రహ్మం, అంకాల శ్రీను, రాజానాల. మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపు నిర్వహిస్తున్న వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర - పాలకొల్లు : పాలకొల్లు ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన దాడులలో, ఆచంట మండలం వల్లూరు గ్రామానికి చెందిన గుబ్బల బాలాజీ అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి 5 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ మద్దాల శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి. రఘు, సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ మద్దాల శ్రీనివాస్ హెచ్చరించారు. చెత్త వ్యతిరేక కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండాలని కోరారు.

మాజీ ఎంపీ బాబుకు ప్రసాదాలు అందజేత

విశాలాంధ్ర-ముదినేపల్లి : ఏలూరు మాజీ ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు (బాబు)కు టిడిపి సీనియర్ నాయకులు కలిసి పరామర్శించి ప్రసాదాలు అందజేశారు. ముదినేపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు విభాగ ఉపాధ్యక్షులు చలసాని జగన్మోహనావు , శ్రీహరిపురం సర్పంచ్

పరసా విశ్వేశ్వరరావు , సీనియర్ టిడిపి నాయకులు కొత్తూరు సీత రామచంద్ర విఠల్ (చిట్టిబాబు) సింగరాయపాలెంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి దేవాలయంలో మాగంటి బాబు ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలను ఏలూరు బాబు నివాసంలో కలిసి ఆయన్ని పరామర్శించి అందజేశారు.

ముదినేపల్లి గ్రంథాలయ వారోత్సవాల వివరాలివే!

విశాలాంధ్ర - ముదినేపల్లి : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల నిర్వహణ వివరాలు ముదినేపల్లి గ్రేడ్ 3 శాఖ గ్రంథాలయ అధికారిని ఎం. శ్రీదేవి వివరించారు. ఈనెల 14 నుండి 20 వరకు నిర్వహించే వారోత్సవాలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ప్రారంభిస్తారు. తొలి రోజు 4,5 తరగతుల విద్యార్థులకు నీతిపద్యాలు, గేయాలు, లెమన్ స్పూన్, ఆటలు, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమంలో కీలక వ్యక్తులపై ఉపన్యాసాలు, 17న 9,10 తరగతిలకు వక్తృత్వపోటీ, మాతృభాష ప్రాముఖ్యత, 18న 7,8,9 తరగతుల వారికి క్విజ్ పోటీలు , 19న మహిళ దినోత్సవంలో ఆటల పోటీలు, అవగాహనసదస్సు, ముగ్గుల పోటీలు, 20న డిజిటల్ గ్రంథాలయాలపై అవగాహన, బహుమతుల ప్రదానం జరుగుతుందని తెలిపారు.

యువతిని మోసగించిన యువకుడి అరెస్ట్

విశాలాంధ్ర-టి నరసాపురం:ప్రేమ పేరుతో యువతిని మోసగించిన యువకుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్ ఐ ఎం. జయబాబు తెలిపారు. వెలగపాడు గ్రామానికి చెందిన బొడ్డు వంశీ (24) అదే గ్రామానికి చెందిన యువతిని ప్రేమ పేరుతో నమ్మించి శారీరకంగా అనుభవించి పెండ్లి చేసుకోకుండా మోసగించాడని యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం యువకుడిని అరెస్టు చేసి చింతలపూడి కోర్టులో హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు.

రాష్ట్ర బడ్జెట్లో చేనేత రంగానికి తీరని అన్యాయం

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్ర బడ్జెట్లో చేనేతకు తీవ్రమైన అన్యాయం జరిగిందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కడుపు కన్నయ్య బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్లో రూ.2లక్షల 94వేలు అనేక రంగాలకు కేటాయింపులు చేసి చేనేతకు కేటాయింపులు చేయకపోవడం చాలా దారుణమని కన్నయ్య అన్నారు. వ్యవసాయం తర్వాత రెండో పెద్ద పరిశ్రమగా రాష్ట్రంలో చేనేత పరిశ్రమ ఉందన్నారు. రాష్ట్ర బడ్జెట్లో చేనేత రంగానికి రూ.2వేల కోట్లు కేటాయించి చేనేతను ఆదుకోవాలని కడుపు కన్నయ్య డిమాండ్ చేశారు.

ఆటో కార్మికుని కుటుంబానికి సాయం

విశాలాంధ్ర -భీమవరం: ఇటీవల మృతి చెందిన చైతన్య ఆటో యూనియన్ సభ్యులు కోరిబిల్లి రవికుమార్ కుటుంబ సభ్యులకు చైతన్య ఆటో ఓనర్స్ అండ్ వర్కర్స్ సభ్యులు రూ.78 వేలు సహాయాన్ని ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు చేతుల మీదుగా మంగళవారం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవత్వమని ఆటో యూనియన్ సభ్యులు కలిసి కట్టుగా తోటివారిని ఆదుకునేందుకు ముందుకు రావడం అభినంద నీయమన్నారు. రెడ్డి సత్తిబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ చెన్నంశెట్టి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ జయకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్కా శ్రీనివాసరావు, కన్వీనర్ బి. కోటేశ్వరరావు, పంతకాని రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర -భీమవరం: పట్టణంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్యం, అక్రమ కట్టడాలను మునిసిపల్ కమిషనర్ కె.రామచంద్రా రెడ్డి బుధవారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా వార్డు సచివాలయం సిబ్బందితో కమిషనర్ మాట్లాడుతూ వార్డుల్లోని చెత్తను తడి చెత్త పొడి చెత్త విడిగా అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు ఎప్పటికప్పుడు డ్రైనేజీల్లో సిల్టును తొలగించేలా చూడాలని శానిటరీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. వార్డు పరిధిలో అనధికార కట్టడాలను గుర్తించి నోటీసులు జారీ చేసేలాగా టౌన్ ప్లానింగ్ సిబ్బందికి తగు సూచనలు కమిషనర్ జారీ చేశారు. స్థానిక ఎస్ఆర్ నగర్ పార్కును అభివృద్ధి చేసేలాగా చర్యలు తీసుకోవాలని ఆయన ఇంజనీరింగ్ సిబ్బందికి సూచనలు జారీ చేశారు. కమిషనర్తో పాటు ఈ తనిఖీలో శానిటరీ ఇన్స్పెక్టర్, ఏఈలు, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్టార్టప్లతో ముందుకెళ్లాలి

విశాలాంధ్ర -భీమవరం: విద్యార్థి దశలోనే స్టార్టప్ నెలకొల్పి చదువు కొనసాగించే విద్యార్థులకు మరింత భవిష్యత్తు ఉంటుందని ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ అన్నారు. బుధవారం కళాశాలలో సాఫ్ట్ వేర్ డెవలప్మెంట్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ కళాశాలలో ఇప్పటి వరకు ఆరు స్టార్టప్ లు ఏర్పాటు చేసి విద్యార్థులు మంచి ఆదాయాన్ని పొందుతున్న విషయం మిగిలిన విద్యార్థులు గమనించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతి రాజు, ఇంచార్జి ప్రిన్సిపల్ డాక్టర్ బి హెచ్ వి ఎస్ రామకృష్ణంరాజు, సి ఎస్ డి విభాగం ఇన్ఛార్జి హెడ్ డాక్టర్ ముదునూరి సురేష్ బాబు, టెక్నాలజీ సెంటర్ హెడ్ డాక్టర్ ఎన్.గోపాలకృష్ణమూర్తి, ఆర్ అండ్ డి డీన్ డాక్టర్ టి.వంశీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - ఏలూరు : ఏలూరు జిల్లాలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం. శేఖరబాబు ఒక ప్రకట నలో తెలిపారు. ఈనెల 14వ తేదీ ఉదయం గం.10లకు ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమం ఉంటుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి,వివిధ జిల్లా అధికారులు పాల్గొంటారన్నారు.జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ప్రతీరోజు ఉదయం గం.10 నుండి సాయంత్రం వరకు వ్యాసరచన పోటీలు,క్విజ్ పోటీలు,వివిధ అంశాలపై చర్చా కార్యక్రమాలు, కవి సమ్మేళనం,పుస్తక ప్రదర్శనలు వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాలలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి పనులను పర్యవేక్షించిన డీపీవో

విశాలాంధ్ర-భీమడోలు: భీమడోలు గ్రామ పంచాయతీ పరిధిలో జరిగే వివిధ అభివృద్ధి పనులను జిల్లా పంచాయతీ అధికారిణి కొడాలి అనురాధ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భీమడోలు పంచాయతీ మాదిరిగా ప్రతి పంచాయతీ చెత్త నుండి సంపద కేంద్రాలను తీర్చి దిద్దాలని అన్నారు.రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మరలాలని, మనం మళ్ళీ పూర్వ స్థితి ఆరోగ్యం పొందాలని అన్నారు.గ్రామంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను సెక్రటరీ తనూజ వివరించారు. భవిష్యత్ లో సంపద కేంద్రంలో సేంద్రియ కూరగాయలు పండించాలన్నారు. పంచాయతీ పరిధిలో దోమల నివారణకు గంబూషియా చేపల పెంపకం కోసం నిర్మించే నిర్మాణంను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఈఓపిఆర్డి సుందరి, సచివాలయ సెక్రటరీ హేమసుందర్, డాక్టర్ పి.మాన్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై పోలీసులు దృష్టి సారించాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : సైబర్ నేరాల నిర్మూలనపై పోలీసు యంత్రాంగం ప్రధాన దృష్టి సారించాలి అని ఏలూరు జిల్లా ఎస్పీ కె .ప్రతాప్ శివ కిషోర్ పేర్కొన్నారు. బుధవారం కొయ్యలగూడెం పోలీస్ స్టేషన్ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ రికార్డుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సరిహద్దు గ్రామాలపై ప్రత్యేక నిఘా వేయాలని ఎస్ఐ వి. చంద్రశేఖర్కు సూచించారు. బాల్య వివాహాలు, సాంఘిక దురాచారాల కట్టడికి చర్యలు తీసుకోవాలన్నారు. లోన్ యాప్, సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన తీసుకువచ్చేందుకు సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. జూద క్రీడల నిర్వహణలో కఠినంగా వ్యవహరించాలి అని వివాదాలకు తావు లేనివిధంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలని అధికారులకు ఎస్పీ దిశానిర్దేశం చేశారు. పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు, సిఐ బాల సురేష్ బాబు, పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి

మున్సిపల్ రీజినల్ డైరెక్టర్

సి.హెచ్.నాగ నరసింహారావు

విశాలాంధ్ర -భీమవరం: పట్టణాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కొరకు ఆస్తి పన్ను, నీటి పన్నుల వసూళ్ళు మెరుగైన రీతి గా ఉండాలని మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ సి.హెచ్.నాగ నరసింహారావు అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని పురపాలక సంఘాల సమీక్షా సమావేశం బుధవారం భీమవరం పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలలో పారిశుద్ధ్యం మెరుగుపర్చాలని, ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని, రోడ్లపై గుంతలు త్వరితగతిన పూడ్చి ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. బిల్డింగ్ ప్లాన్లు పెండింగ్ లేకుండా మంజూరు ఉత్తర్వులు జారీ చేసి, ఆక్రమణల పై దృష్టిసారించాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు. నిషేధిత ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని తగ్గించి, బయోడీగ్రేడబుల్ వస్తువులు మాత్రమే వినియోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ లకు ఆయన ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లాలోని మునిసిపల్ కమిషనర్లు, సెక్షన్ హెడ్స్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, హెల్త్, శానిటరీ విభాగాధిపతులు పాల్గొన్నారు.

మాల్యాద్రి, అంద్రాజులకు కార్పొరేషన్ పదవులు

విశాలాంధ్ర - కైకలూరు : రాష్ట్రవ్యాప్తంగా పలు కార్పొరేషన్లలో డైరెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో కైకలూరు నియోజకవర్గానికి చెందిన ఇరువురికి డైరెక్టర్ల పదవులు వరించాయి. వైసీపీ ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొని టిడిపి మనుగడ కోసం కృషిచేసిన కైకలూరుకు చెందిన రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పైడిమర్రి జయశ్యామల మాల్యాద్రిని ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించారు. ఇదే సందర్భంలో కలిదిండి మండలం మట్టగుంటకు చెందిన అంద్రాజు శ్రీనివాసరావును అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా పిజెఎస్ మాల్యాద్రి, అంద్రాజు శ్రీనివాసరావుకు నియోజకవర్గంలోని పలువురు టిడిపి నాయకులు, ఎన్డీయే కూటమి నాయకులు అభినందనలు తెలియజేశారు.

మోగల్లులో వైద్య శిబిరం

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు మండలం మోగల్లు గ్రామంలోని ఎస్సీ ఏరియాలో విష జ్వరాలు ఉన్నాయన్న సమాచారం తమకు అందడంతో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ రంగం నాయుడు తెలిపారు. ఆయా ఏరియాల్లో ఇంటింటికి ఆరోగ్య సిబ్బందితో సర్వే నిర్వహించి నట్లు కొన్నిచోట్ల సాధారణ జ్వరాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. అవసరమైన వారికి టాబ్లెట్లు పంపిణీ చేసినట్లు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే గ్రామంలోని తమ ఆరోగ్య సిబ్బందిని సంప్రదించి అవసరమైతే మండల ఆరోగ్య కేంద్రానికి వచ్చి చికిత్స తీసుకోవాలని కోరారు. ఈ ఆరోగ్య శిబిరంలో ఆయనతోపాటు డాక్టర్ స్వర్ణ నిరంజని, డాక్టర్ గులాం రాజకుమార్, సిహెచ్ఓ సత్యనారా యణ, ఏఎన్ఎంలు ధనలక్ష్మి, ఉష సుందరి, ఉష రాణి, ఎం ఎల్ హెచ్ పి, హెచ్ విలు, ఆశ కార్యకర్తలు, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు ఉపయోగకరం

విశాలాంధ్ర-టి నరసాపురం: గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని మక్కినవారిగూడెం సర్పంచ్ ఎం గోపాల రావు తెలిపారు. మక్కినవారిగూడెం సచివాల యంలో మోండలేజ్ కంపెనీ, ఆఫ్రో సంస్థ ఆధ్వర్యంలో ఏలూరు వంగాయగూడంలోని గుడ్ సమ్ రిటన్ కేన్సర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వైద్యురాలు బ్లెస్సీ బృందం బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 200మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపాలరావు మాట్లాడుతూ మోండలేజ్ , ఆఫ్రో సంస్థలు అందించిన సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె పద్మశ్రీ, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ నాగరాజు,టి నరసాపురం మండల ఆఫ్రో కో ఆర్డినేటర్ లక్కపాము అశోక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరెడ్డిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : వైసిపి అధికారాన్ని అడ్డం పెట్టుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,మంత్రి నారా లోకేష్ వారి కుటుంబ సభ్యులపై దుర్భాషలాడిన శ్రీ రెడ్డి పై తక్షణమే చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని, తెదేపా రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగిరెడ్ల మేఘల దేవి డిమాండ్ చేశారు. సోషల్ మీడియా వేదికగా చంద్రబాబు పవన్ కళ్యాణ్ లోకేష్ వారి కుటుంబాలపై అనుచిత వ్యాఖ్యలు చేసి మహిళా లోకం సిగ్గుపడేలా మాట్లాడిన శ్రీ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్త రమ, సత్యవతి ,సావిత్రి మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

18న గ్రామ సచివాలయాల ముందు ఆందోళన

విశాలాంధ్ర-కామవరపుకోట: ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణాల కోసం ఈనెల 18న గ్రామ సచివాలయాల ముందు సిపిఐ, బికెఎంయుల ఆధ్వర్యంలో చేపడుతున్న ఆందోళనకు పార్టీలకతీతంగా అందరూ కలిసి రావాలని సిపిఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు పిలుపునిచ్చారు. సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితుల పిలుపుమేర బుధవారం కొత్తూరులో టీవీఎస్ రాజు ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల కోసం పలువురు లబ్ధిదారులతో దరఖాస్తు చేయించారు. పేదలందరికీ సొంతింటి కల నిజం చేసేందుకే సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘాలు నడుం బిగించాయన్నారు.

విద్యుదాఘాతంతో తాటాకిల్లు దగ్ధం

విశాలాంధ్ర - కలిదిండి: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో తాటాకిల్లు దగ్ధమైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మండలంలోని కొచ్చర్ల గ్రామంలో నివాసం ఉంటున్న దాసరి రాజేంద్రకుమార్ తాటాకు ఇల్లు మంగళవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు రావడంతో కాలి బూడిదైంది. గ్రామస్తులు స్పందించి నీళ్లు చల్లి మంటలను అదుపు చేశారు. ఇంట్లో ఉన్న వస్తువులు కాలి బూడిద అయ్యాయని, మంటలకు రెండు గేదెలకు గాయాలు అయ్యాయని తెలిపారు. సర్పంచి ఆల. రాము సంఘటన స్థలాన్ని పరిశీలించి సానుభూతి తెలిపారు. వీఆర్వో గంగాధర్ బాధితుల వద్ద నుంచి వివరాలు నమోదు చేసుకున్నారు.

ప్రతి మనిషికి ఆకలి తీర్చేది దోసెడు బియ్యమే

విశాలాంధ్ర - గణపవరం: ప్రతి మనిషికి ఆకలి తీర్చేది దోసెడు బియ్యం అని చింతల పాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్స్టిట్యూషనల్ బెస్ట్ ప్రాక్టీసెస్ లో భాగంగా కామర్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో బుధవారం గుప్పెడు బియ్యం(హ్యాండ్ ఫుల్ ఆఫ్ రైస్) కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. ప్రతి విద్యార్థి, అధ్యాపకులు ఇంటి దగ్గర నుంచి గుప్పెడు బియ్యాన్ని తీసుకొని వచ్చి కాలేజీలో అందరూ పోగు చేసిన తర్వాత ఆ బియ్యాన్ని పేదరికంలో ఉన్న వారికి పంచి పెట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి. మధు రాజ, డాక్టర్ టి.అక్కిరాజు, డాక్టర్ కె. స్వరూప రాణి,డాక్టర్ జి. వెంకటరావు డాక్టర్ జి వి శారదా దేవి,డాక్టర్ జి. వెంకటరమణ, అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ముత్యాలమ్మ ఆలయ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - కుక్కునూరు: మండలంలోని సీతారామనగరంలో కొత్తగా నిర్మించిన ముత్యా లమ్మ గుడి ప్రారంభోత్సవం బుధ వారం ఎంతో ఘనంగా జరిగింది. మేళతాళాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ముత్యాలమ్మకు నూతన పట్టు వస్త్రాలతో పాటు పసుపు,కుంకుమను సమర్పించారు. ఈ కార్యక్రమానికి పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు. స్థానిక పెద్దలు మడిపల్లి వెంకటరమణ, లక్ష్మి దంపతులు రూ.5 వేల విలువ చేసే ఇత్తడి కుందీలను అమ్మ వారికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో కొమ్ము వీరబాబు, కొమ్ము రాము, కొమ్ము రమణయ్య, అనిల్, వెంకన్న బాబు, రామకృష్ణ, వెంకటేష్,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో అపరాలు, వరి విత్తనాలు

విశాలాంధ్ర-ఏలూరు: ఉభయ గోదావరి జిల్లాల రైతులకు అవసరమగు అపరాల విత్తనాలు,వరి విత్తనాల నిలువలు పుష్కలంగా ఉన్నాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాలకు సంబంధించిన ఏపీసీడ్స్ ప్రధాన కార్యాలయం, ప్రాసెసింగ్ యూనిట్, ప్రధాన విత్తన గోడౌన్లు తణుకులో ఉందని,ఈ గోడౌన్లులలో వ్యవసాయ అధికారుల వారి ఇండెంట్ల మేరకు విత్తనాలు మండలంలో అందుబాటులో ఉంచుతున్నామన్నారు.ఇప్పటికే కలిదిండి, మండవల్లి, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండలాలలో అపరాలు విత్తనాలు పొజిషన్ చేశామన్నారు. మండల వ్యవసా యాధి కారుల నుండి వచ్చిన ప్రణాళిక ఆధారంగా ఏపీసీడ్స్ ప్రధాన విత్తన గోడౌన్ నుంచి నేరుగా రైతుసేవా కేంద్రాలలో నిర్దేశించిన గడువు లోపలే విత్తనాలు అందుబాటులో ఉంచుతున్నా మని, ఏపీసీడ్స్ ఏలూరు గోడౌన్ లో కూడా అపరాల విత్తనాలు సిద్ధంగా వున్నాయన్నారు.క్షేత్ర స్థాయిలో ఉన్న కొన్ని ఇబ్బందుల కారణంగా,వరి కోతలు ఇంకా పూర్తి అవ్వకపోవడం వలన,రబీ వరి ఏరియా కు ఇరిగేషన్ వాటర్ పై పూర్తి క్లారిటీ లేకపోవడం వలన కొన్ని మండలా లకు ఏ విత్తనాలను సరఫరా చేయాలనే దానిపై ఇంకా స్పష్టత లేని కారణంగా ఆయా మండలాల రైతుసేవా కేంద్రాలకు విత్తనాలను సరఫరా చేయుట జరగలేద న్నారు. వీటిపై స్పష్టత వచ్చిన వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారుల సూచన మేరకు రైతుసేవా కేంద్రాలకు విత్తనాలను సరఫరా చేయనున్నట్టు తెలిపారు.

ఇళ్ల నిర్మాణానికి రూ. 5 లక్షల సహాయం అందించాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : నిరుపేద ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇల్లు కట్టుకోవడానికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందచేయాలని సీపీఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మండలంలో మంగపతి దేవి పేట గ్రామంలో గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి,ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వ స్థలాలు సేకరించడం జరిగిందని, సేకరించిన స్థలాలలో లేఅవుట్లు వేసి పేద ప్రజలకు అందచేయ కుండానే, కోర్టు వివాదాలలో ఉన్నాయని నిలిపివేయడంతో, నిరుపేద ప్రజ లకు ఇండ్ల స్థలాలు, ఇల్లు నిర్మించి ఇవ్వలేక పోయారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు భూమి, పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు భూమి ఇవ్వాలని శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుదే శ్రీను, ఇళ్ళ నరసయ్య, పులిబోయిన శ్రీను, దాసరి కృష్ణ, తేలే నరసింహారావు పాల్గొన్నారు.

టోల్ ఫ్రీ నెంబర్ల ద్వారా రక్షణ పొందండి

విశాలాంధ్ర చాట్రాయి: టోల్ ఫ్రీ నెంబర్ల ద్వారా ఫోన్ చేసి ఆపద సమయంలో రక్షణ పొందవచ్చని చాట్రాయి ఎస్.ఐ. రామకృష్ణ తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన చాట్రాయి గ్రామంలో మారుమూల గ్రామాల్లో ఉన్న మహిళలు ఆపదలో ఉన్నప్పుడు పోలీస్ రక్షణ కల్పించడం కోసమే అభయ మహిళా భద్రతా కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అసాంఘిక చర్యలకు పాల్పడు తున్న వ్యక్తుల నుండి రక్షణ పొందడానికి 112 ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా పది నిమిషాలలో ఘటన స్థలం వద్దకు పోలీసులు వచ్చి చేరుకునే అవకాశం ఉందన్నారు.బాల్య వివాహాలను నిరోధించడానికి 1098 నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు.సైబర్ క్రైమ్ నేరాల నుండి రక్షింపబడడానికి 1930 నెంబర్ కు ఫోన్ చేయాలి అన్నారు. ఈ నెంబర్లకు ఫోన్ చేయడం ద్వారా అతి సామాన్యులు కూడా పోలీస్ సేవ లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గజపతి తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ పుస్తక ప్రదర్శన ఏర్పాటు

విశాలాంధ్ర- బుట్టాయిగూడెం: ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన దగ్గర్నుంచి ప్రజలకు దగ్గరగా ఉంటూ అనేక సంక్షేమ కార్యక్రమాలను చేరువ చేస్తున్న నేపథ్యంలో ఇంఛార్జ్ ఐటీడీఏ పీ.వో గా పని చేస్తున్న జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న అన్ని గ్రామాలలో బాల బాలికలకు పుస్తకాల ప్రదర్శన కొరకు మొబైల్ బోధి బస్సును ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తు న్నారు. ఇందులో భాగంగా బుట్టాయిగూడెం మండలం రెడ్డి గూడెం గ్రామంలో బోధి బస్సు ప్రదర్శనను ఏర్పాటు చేశారు.ఈ ప్రదర్శనలో చిన్న పిల్లలకు మొబైల్ బస్సు పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేసి సదరు పుస్తకాలలో ఉన్నటువంటి విషయాలను జెసి పి.ధాత్రి రెడ్డి,జిల్లా ఎస్.పి. కె ప్రతాప్ శివకిషోర్ వివరించారు. ఈ సందర్భంగా రెడ్డి గూడెం గ్రామస్తులు కొంతమంది వారి గ్రామంలో స్కూల్ నిర్మాణానికి సహాయం చేయమని జాయింట్ కలెక్టర్‌ను అభ్యర్థించగా సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు. వీరితో పాటుగా పోలవరం డి.ఎస్.పి. వెంకటేశ్వరరావు పోలవరం సి.ఐ. బాల సురేష్ బాబు,ఐటీడీఏ ఏపీవో నాయుడు, స్థానిక తహశీల్దార్, ఐటీడీఏ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు,ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర- నూజివీడుటౌన్: విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని కృష్ణ యూనివర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ ఎం వి బసవేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక కృష్ణ యూనివర్సిటీ డాక్టర్ ఎమ్మార్ అప్పారావు కాలెజ్ ఆఫ్ పీజీ స్టడీస్ నందు డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫ్రెషర్స్ డే వేడుకలు జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బసవేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్, ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ పెంపొందింప చేసుకోవా లన్నారు. పీజీ సెంటర్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్లేస్మెంట్ సెల్ ఏర్పాటు చేస్తామని త్వరలోనే నూతన భవనం నిర్మాణ ప్రారంభిస్తా మన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ జె నవీన లావణ్య మాట్లాడుతూ విద్యార్థులు అన్ని సబ్జెక్టులలో విషయ పరిజ్ఞాన పెంపొందించుకోవా లని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ కోఆర్డినేటర్ చౌటపల్లి ఎడ్వర్డ్ రాజారత్నం, డాక్టర్ తిరుమలరావు, డాక్టర్ సిహెచ్ నాగేశ్వరరావు, డాక్టర్ ఎస్ కే అన్వర్ భాష, డాక్టర్ కే ప్రభాకర్ రావు, ఎం కామ్, ఎంబీఏ విద్యార్థులు పాల్గొన్నారు.

రహదారులు, రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి

ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జాతీయ,రాష్ట్ర రహదారులు, రైల్వేకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.ఏలూరు శాంతినగర్ లోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. పార్లమెంట్ నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజలు పలు సమస్యలపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు వినతి పత్రాలు అందజేశారు. ప్రజల సమస్యలు తెలుసుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ కళాశాలలో ప్రయోగశాలలకు అవసరమైన పరికరాలు సమకూర్చేందుకు సి.ఎస్.ఆర్ నిధులు మంజూరు చేయాలని ఎన్ .టి .పి.సి చైర్మన్ ను ఇటీవల కలిసి విజ్ఞప్తి చేసినట్లు ఎంపీ పేర్కొన్నారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపే దిశగా తనవంతు కృషి చేస్తున్నట్లు ఎంపీ స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు ఆ వివరాలను ఎప్పటికప్పుడు అర్జీదారులకు తెలియజేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. ఏలూరు పార్లమెంట్ పరిధిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తున్నానని,ఏలూరు పార్లమెంటును ఇండస్ట్రియల్ జోన్ గా తయారు చేయడమే లక్ష్యంగా తాను పనిచేస్తున్నట్లు ఎంపీ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు.

మద్యం గొలుసు దుకాణం దారుడి అరెస్ట్

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : పశ్చిమగోదావరి జిల్లా మద్య నిషేధ, అబ్కారీ అధికారి ఆర్.ఎస్.కుమరేశ్వరన్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంటు ఆర్.వి. ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పోడూరు మండలం కొమ్ముచిక్కాల గ్రామంలో బుధవారం జరిపిన దాడులలో గొట్టుముక్కల శివరామరాజు అనే గొలుసు దుకాణం నిర్వాహకుడిని అరెస్టు చేసి అతని వద్దనుండి 9 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. సదరు వ్యక్తిపై పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఈ దాడులలో ఎస్ ఐ. ఎల్. రమాదేవి, సిబ్బంది శ్రీనివాసరావు, సురేష్‌రాజు, వై.సి. శ్రీనివాసరావు, శ్రీకాంత్, సందీప్, గణేష్ పాల్గొన్నారు.

పంటల భీమా పథకాన్ని సద్వినియోగించుకోవాలి

- ఆఖరి తేదీ ఈనెల15
- ఉద్యాన అధికారిణి కె.దివ్యశ్రీ

విశాలాంధ్ర - రాజానగరం : జీడి మామిడి రైతులు ప్రయోజనాలు కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని ప్రతి జీడిమామిడి రైతు సద్వినియోగం చేసుకోవాలనీ అనపర్తి,రాజానగరం, రంగంపేట, బిక్కవోలు మండల ఉద్యాన అధికారిణి కె.దివ్యశ్రీ అన్నారు. దీనిలో భాగంగా విశాలాంధ్రతో బుధవారం చరవాణిలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత రబీ సీజన్‌కి సంబంధించి తూర్పుగోదావరి జిల్లా రబీలో జీడి మామిడి పంటకు బీమా సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. తూర్పు గోదావరి జిల్లాకు జీడి మామిడి పంట బీమా చేసేందుకు ఇఫ్కో టోక్యో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీను ఎంపిక చేసినట్లు చెప్పారు. ఒక ఎకరానికి 15 వందలు చెల్లించినట్లయితే ఎకరానికి రూ 30000 భీమా వర్తిస్తుందని చెప్పారు. ఈ నెల 15వ తేదీలోగా రైతులు కస్టమర్ సర్వీస్ సెంటర్స్, బ్యాంకులో ఎన్.సి.ఐ.పి పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి చెప్పారు. పూర్తి సమాచారం కోసం జిల్లా కొఆర్డినేటర్ రాజ్‌కుమార్ 9290033325ను సంప్రదించాలని తెలిపారు. ఆసక్తి గల రైతులు నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్‌కి రైతు ఆధార్ కార్డు, భూమి రికార్డ్స్, క్రాప్ సోన్ సర్టిఫికెట్, బ్యాంక్ ఖాతా జిరాక్స్ జాతపరచాలనీ తెలిపారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర- కడియం : యుటిఎఫ్ స్వర్ణోత్సవ నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం వేమగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగింది. యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఈవీఎస్ఆర్ ప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్ సాకా అనిత, నేతృత్వంలోని జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కే రమేష్ బాబు ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా వి హనుమంతరావు, అధ్యక్షులుగా వివిఎస్ శాస్త్రి, ప్రధాన కార్యదర్శిగా బి అబ్బాయి, ఉపాధ్యక్షులుగా ఏ దొరబాబు, ఎం వనజ, కోశాధికారిగా పి వి గోపాలకృష్ణ ఇతర కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపికైంది. ఇటీవల జరిగిన క్రీడా పోటీల్లో విజేతలకు ఉపాధ్యాయులకు బహుమతులు అందించారు. పదవీ విరమణ చేయబోతున్న ఉపాధ్యాయులను కూడా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

విశాలాంధ్ర - కొవ్వూరు : సైబర్ మోసగాళ్ల నుంచి వచ్చే మెసేజ్లు, కాల్స్ స్పందించి, లేనిపోని ఆత్యశలకు పోయే డబ్బులు పోగొట్టుకోవద్దని కొవ్వూరు పట్టణ సిఐ విశ్వం తెలిపారు. సైబర్ నేరగాళ్లు సాధారణ ప్రజల నుంచి అధికారుల వరకు ఎవరిని వదిలిపెట్టడం లేదని, అమ్మఒడి డబ్బు పేరుతో అమరావతి నుంచి కాల్ చేస్తున్నామని నమ్మించి బ్యాంక్ ఖాతాలోని అమౌంట్ మొత్తం సైబర్ నేరగాళ్లు కాజేస్తున్నారు అని అన్నారు. సైబర్ నేరగాళ్ల ఆగడాలు ఏమాత్రం తగ్గడం లేదు. పెరుగుతున్న ఈ సైబరు యుగంలో సైబర్ నేరాలపై అవగాహన ముఖ్యం అని అన్నారు. వ్యక్తిగత గోప్య సమాచారం, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు వంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికి షేర్ చేయడం గాని, సైబర్ నేరగాళ్ల నుంచి వచ్చే కాల్స్‌కు గాని, మెసేజ్లకు గాని స్పందించరాదని, అపరిచిత వ్యక్తులను నమ్మి ఆన్లైన్లో డబ్బులు పంపించరాదు. ప్రతి ఒక్కరు తమ వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచినప్పుడు మాత్రమే, సైబరు దాడులు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సైబర్ సెల్ అధికారుల ద్వారా ప్రజలకు, విద్యార్థులకు విరివిగా అవగాహన కార్యక్రమాలు ప్రతిరోజు నిర్వహిస్తున్నామని అన్నారు.

రైతులకు సాగు మెళకువలపై అవగాహన

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : కూరగాయలు పండించే రైతులకు సాగు పద్ధతులు , మెళకువలు, అధిక దిగుబడికి తీసుకోవలసిన జాగ్రత్తలు, నీటి యాజమాన్యం వ్యవసాయ పద్ధతుల పై డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్ విధానం, షేడ్ నెట్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించినట్టు జిల్లా మైనర్ ఇరిగేషన్ అధికారి దుర్గేష్ బుధవారం తెలియచేశారు. ఈ కార్యక్రమం మార్కెటింగ్, ఉద్యానవన శాఖ సంయుక్తముగా నిర్వహించినట్లు దుర్గేష్ తెలియ చేశారు. రైతులకు ఇచ్చే సబ్సిడీలు ఇతర అంశాలపై అవగాహనా కోసం సదస్సు నిర్వహించామన్నారు. మైక్రో ఇరిగేషన్ , సబ్సిడీ కింద సన్నకారు, చిన్న రైతులు చేయూత నివ్వడం జరుగుతోందన్నారు.

ఆవ భూముల్లో అవినీతి వెలికితీయాలి

ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

విశాలాంధ్ర - సీతానగరం, రాజానగరం: ఆవ భూముల్లో అవినీతి వెలికితీయాలని రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తులబలరామకృష్ణ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన తూర్పుగోదావరి జిల్లా రాజనగరం నియోజకవర్గం కోరుకొండ మండలం లోని ఆవ భూముల కుంభకోణంపై సిఐడితో దర్యాప్తు చేయించాలని రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ బుధవారం కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అసెంబ్లీలో మాట్లాడుతూ కోరుకొండ మండలం ఆవ భూములలో గత వైసీపీ ప్రభుత్వం కోట్లఅవినీతికి పాల్పడిందని, వాటిపై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రతిఒక్కరికీ న్యాయం చేసేందుకే గ్రామసభలు

విశాలాంధ్ర - రాజానగరం : అర్జీదార్లు ప్రతిఒక్కరికీ న్యాయం చేసేందుకే గ్రామసభలు నిర్వహిస్తున్నామని తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు అన్నారు.మండలంలోని కలవచర్ల గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామసభకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీనిలో భాగంగా అర్జీదారులు అందించిన వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే లో భాగంగా అనేక లోటుపాట్లును ప్రభుత్వం గుర్తించిందని, ఈ నేపథ్యంలో రైతులకు, ప్రజలకు న్యాయం చేసేందుకే గత నెల 18 నుండి ఈ నెల 21 వరకు అన్ని గ్రామంలో సభలు నిర్వహించి సమస్యలు పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. దీనిలో భాగంగా మొత్తం 15 అర్జీలు స్వీకరించామని జేసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.లక్ష్మి లావణ్య, రెవెన్యూ సిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు..

ఎన్ఎల్ఎస్ పొగాకు బ్రాండ్ ఇమేజ్‌ని కాపాడాలి

బోర్డు రీజనల్ మేనేజర్ జిఎల్‌కే ప్రసాద్

విశాలాంధ్ర-దేవరపల్లి: పొగాకు బోర్డు పరిమితి లోబడి నాణ్యమైన పొగాకును ఉత్పత్తి చేసి ఎన్ఎల్ఎస్ పొగాకు బ్రాండ్ ఇమేజ్‌ని కాపాడవలసిన బాధ్యత రైతుల దేనని రాజమండ్రి పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ జి ఎల్ కే ప్రసాద్ పేర్కొన్నారు. దేవరపల్లి పొగాకు వేలం కేంద్రంలో బుధవారం సాయంత్రం పొగాకు రైతులకు పొగాకు పంట నియంత్రణపై పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. దేవరపల్లి పొగాకు వేలం కేంద్రం నిర్వాహాధికారి హేమ స్మిత అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్ఎం జిఎల్‌కే ప్రసాద్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలలో పొగాకు పంట కొంత ఆశాజనకంగా ఉందని, అయితే రాబోవు సంవత్సరం గత సంవత్సరం రేటు ఉంటుందని రైతులు భావించవద్దని అన్నారు. పొగాకు పంటకు డిమాండ్ సప్లై సూత్రం ఆధారపడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. గత సంవత్సరం అంతర్జాతీయంగా బ్రెజిల్ జింబాబ్వే దేశాలలో పొగాకు ఉత్పత్తి తగ్గటం వలన భారతదేశంలో గల పొగాకు పై అంతర్జాతీయ పొగాకు వ్యాపార సంస్థలు భారతీయ పొగాకు పై ఆధారపడ్డాయని దీనివలన మన దేశంలో గల ఎన్ ఎల్ ఎస్ ఎస్బిఎస్ సిబిఎస్ పొగాకుకు డిమాండ్ ఏర్పడింది అని అన్నారు. పొగాకు బోర్డు విధించిన పరిధిని మించి పొగాకును ఎక్కువగా ఉత్పత్తి చేయరాదని , పరిమితిని మించి పొగాకు ఉత్పత్తి చేస్తే మనమే నష్టపోతామని ఆయన అన్నారు. పొగాకు ఇన్సూరెన్స్‌పై రైతుల అవగాహన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఐ టి సి లీఫ్ మేనేజర్ కోటేష్ మాట్లాడుతూ నాణ్యమైన పొగాకు కు డిమాండ్ ఉంటుందని రైతులు నాణ్యమైన పొగాకు ఉత్పత్తి చేయాలని కోరారు. జిపిఐ ప్రతినిధి రవి మాట్లాడుతూ పొగాకు పంటలో నాణ్యతా ప్రమాణాలు పాటించి ఉత్పత్తి చేయాలని కోరారు. పి ఎస్ ఎస్ ప్రతినిధి రఘు, దేవరపల్లి పొగాకు వేలం కేంద్రం నరుణాధికారి హేమస్మిత, రైతు నేతలు కాట్రగడ్డ సత్యనారాయణ నరహరిశెట్టి రాజేంద్ర బాబు ఈలపోలు చిన్ని కరటూరి శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు .ఈ సమావేశంలో ఐ టి సి ఎం ఎం జోషిపిఎస్ఎస్ ప్రతినిధి రాజు, రైతు నాయకులు పరిమి శ్రీరామకృష్ణ దుద్దుపూడి హరిబాబు నాయుడు దుర్గాప్రసాద్ కరటూరి వెంకట శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు

ప్రతిష్టాత్మకంగా టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - అనపర్తి : టీడీపీ సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకుని నేతలు, కార్యకర్తలు రికార్డ్ స్థాయిలో నిర్వహించాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించడం జరిగిందని మాజీ వైస్ ఎంపీపీ మల్లిడి శ్రీనివాసారెడ్డి,మామిడిశెట్టి శ్రీను అన్నారు. బుధవారం స్థానిక గ్రామ సచివాలయం-2 పరిధిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి, శ్రీను మాట్లాడుతూ రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకున్న వారికి గతంలో రూ.2 లక్షల గా ఉన్న ప్రమాద బీమా సదుపాయాన్ని రూ. 5 లక్షలకు పెంచడం జరిగిందని వివరించారు.

ప్రభుత్వ పథకాల కోసం ఎన్‌పిఐసి తప్పనిసరి

విశాలాంధ్ర - సీతానగరం: ప్రభుత్వ పథకాలు కోసం ఎన్‌పిఐసి లింకింగ్ తప్పనిసరని ఎంపీడీఓ భారతి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో భారతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోయే సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ కావాలంటే ప్రతి లబ్ధిదారునికి ఎన్‌పిఐసి ఎకౌంట్ లింకింగ్ తప్పనిసరి అని అన్నారు. లబ్ధిదారులు ప్రతి ఒక్కరు బ్యాంకుకు వెళ్లి ఈ ప్రక్రియ చేయడం కష్టతరంగా మారుతున్న నేపథ్యంలో ఇండియన్ పోస్టల్ సర్వీస్ వారిచే మాట్లాడి మండల వ్యాప్తంగా అన్ని గ్రామ సచివాలయాలలో ఈ లింకింగ్ చేసే విధంగా చర్యలు తీసుకున్నామని, నవంబర్ 14 నుండి 18వ తేదీ వరకూ షెడ్యూల్ ప్రకారం గ్రామ సచివాలయలలో లబ్ధిదారులకు అందుబాటులో ఉంటుందని, లబ్ధిదారులు వినియోగించుకోవాలని కోరారు.

ప్లేట్లు బహుకరణ

విశాలాంధ్ర - గోపాలపురం: విద్యావ్యాప్తికి దాతల సహకారం అభినందనీయమని ఎంఈఓ శ్రీనివాసరావు, ఏ ఉమామహేశ్వరరావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (జే బి స్కూల్) గోపాలపురం నందు మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా "బాలల దినోత్సవ "కార్యక్రమం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైడి సురేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మానవత పూర్వపు అధ్యక్షులు, ఎల్ ఐ సి ఏజెంట్ గుబ్బ లక్ష్మణరావు, స్వాతి దంపతులు విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకంలో భాగంగా ప్లేట్లు పంపిణీ చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన భౌతిక, మౌలిక వసతులు సమకూర్చుటానికి దాతల సహకారం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సయ్యద్ రషీదా, మానవత ఈసీ నెంబర్ జుత్తుగా సూర్యచంద్రం, వంట ఏజెన్సీ నిర్వాహకులు ఉందుర్తి వెంకాయమ్మ స్కావెంజర్ వెలుదూటి ఉష రాణి, సిఆర్పి కొయ్య నాగరాజు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

వ్యవసాయ మిషన్ వైస్‌చైర్మన్ మర్రెడ్డికి అభినందనలు

విశాలాంధ్ర - రంగంపేట : ప్రతిష్టాత్మకమైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్‌చైర్మన్‌గా నియమితులైన మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిని అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లిలోని మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి నివాసం లో ఎమ్మెల్యే నల్లమిల్లి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

ఎమ్మెల్యే నెహ్రూకు ఆర్యవైశ్య సంఘం కృతజ్ఞతలు

విశాలాంధ్ర - జగ్గంపేట : స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు ఆర్యవైశ్య సంఘం సభ్యులు బుధవారం కృతజ్ఞతలు తెలిపారు. జగ్గంపేటకు చెందిన కొత్త కొండ బాబుకు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పదవి దక్కింది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య కళ్యాణమండపం వద్ద ఉన్న గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు ఆర్యవైశ్య సంఘం సభ్యులు నివాళులు అర్పించారు. అనంతరం వారు మండలంలోని ఇర్రిపాక చేరుకుని నెహ్రూను కలిసి ఘనంగా సత్కరించారు. వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండబాబుతో పాటు, పాలకుర్తి సురేష్, మానేపల్లి బంగార్రాజు, కొత్త నాగపండు, కొత్త శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

కార్తీక వనసమారాధనతో ఐక్యత : 'సత్తి'

విశాలాంధ్ర - పెదపూడి : కార్తీక వన సమారాధనలు ఐక్యతను పెంపొందిస్తాయని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం గొల్లల మామిడాడ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో జరిగిన వన సమారాధనలో మాజీ ఎమ్మెల్యే సత్తి పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తాడి వెంకటరెడ్డి, మాజీ అధ్యక్షులు ద్వారంపూడి వెంకటరెడ్డి, ద్వారంపూడి ప్రభాకర్ రెడ్డి, ద్వారపూడి సూర్యనారాయణ రెడ్డి (హంస), మాజీ వైస్ ఎంపీపీ ద్వారంపూడి వెంకటరెడ్డి (చింతపండు), నల్లమిల్లి భీమేశ్వర రెడ్డి, సత్తి లక్ష్మీనారాయణ రెడ్డి, సత్తి భగవాన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జరిమానా

విశాలాంధ్ర - జగ్గంపేట : సర్కిల్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వారిలో ఒకరికి రూ.10 వేలు జరిమానా, మరో ఐదుగురికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు సీఐ వైఆర్‌కె శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆయన మద్యం కేసుల వివరాలు వెల్లడించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులతో పాటు పబ్లిక్ ప్లేస్‌లో మద్యం సేవిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా ఒక్కొక్కరికి రూ.600 జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు.

కష్టపడిన వారికి టీడీపీలో సముచితస్థానం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిన్న విడుదల చేసిన శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ల జాబితాలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించడం పట్ల ఆయన సన్నిహితులు, అభిమానులు కూటమి ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మొదటినుంచి ఒక క్రమశిక్షణ కలిగిన పార్టీ అని పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించడంలో పార్టీ ఎన్నడూ ముందుంటుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, యుతులు యనమల రామకృష్ణుడు, పెద్దాపురం నియోజకవర్గం శాసనసభ్యులు చినరాజప్ప, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, కాకినాడ రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు పంతం నానాజీ, కాకినాడ సిటీ నియోజకవర్గం శాసనసభ్యులు వనమాడి కొండబాబు శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

బొర్రంపాలెంలో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర - గండేపల్లి : మండలంలోని బొర్రంపాలెం, మల్లేపల్లి గ్రామాల్లో బుధవారం మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ, అనుబంధ రంగాల్లో సలహాలు, సూచనలు అందించడం, ప్రభుత్వం అమలు పరిచే రైతు సంక్షేమ పథకాలను తెలియపరచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని, రబీ-24-25 పంట బీమా రైతులే స్వయంగా తమ పంట సాగు భూమి పట్టా, ఆధార్, బ్యాంక్ బుక్‌ల జిరాక్స్ కాపీలతో మీ సేవలో నమోదు చేయించుకుని రశీదు పొందాలని తెలిపారు.

జిజిహెచ్ సెక్యూరిటీ గార్డులకు బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర - కాకినాడ : ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ అండ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం కార్యవర్గ సమావేశం యూనియన్ అధ్యక్షులు రామయ్య అధ్యక్షతన బుధవారం మధ్యాహ్నం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ ఎంప్లాయిస్ యూని యన్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ కాకినాడ బ్రాంచ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోహన్ రావు, బి స్వామిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లా డుతూ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్‌కు తక్షణమే ఈఎస్ఐ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, పిఎఫ్ పాత బకాయిలు, బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని, సెక్యూరిటీ కార్మికులకు జీవోలు ప్రకారంగా జీతాలు అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే వారికి కనీసం బైక్ పార్క్ చేసు కునే స్థలం కరువైందని, రోడ్ల పై పార్కింగ్ చేస్తుంటే బైకులు దొంగలిస్తున్నారని, ప్రభుత్వ సామాన్య ఆస్పత్రి ప్రత్యేక అధికారైన జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని బైక్ పార్కింగ్‌కు స్థలం ఏర్పాటు చేయాలని, గత ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టిం చుకోలేదని, పార్కింగ్ స్థానం లేనందున సెక్యూరిటీ గార్డ్స్ దాడులు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు స్వామి బాబు, మోహన్ రావు మాట్లా డుతూ ఎన్నో సంవత్సరాలుగా మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్‌గా అనేక సమస్యలు పరిష్క రించిన ఘనత ఈ యూనియన్‌కు ఉన్నదని, ఏ సమస్య వచ్చిన సామరస్యంగా పరిష్కరించు కుం టామని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పెండింగ్‌లో ఉన్న పరికరాల విషయంపై సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లామని వారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి అనిల్, జాన్ బాబు, మధు, శ్రీదేవి, రమణమ్మ, వెంకటేష్, భాగ్యలక్ష్మి, అప్పన్న, రాము, లోవ, పెంకె పద్మావతి, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టరుగా కేత శ్రీనివాస్

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన కేతా శ్రీనివాస్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులయ్యారు. శ్రీనివాస్‌కి స్థానిక వేదిరేశ్వరం గ్రామంలోని శెట్టిబలిజ ఏడుపాలలు గ్రామంలోని చిట్టూరి శ్రీనివాసరావు ఎక్స్ ఎంపిటిసి, బొక్క వారి పాలెం, కుడుపూడి వెంకటరమణ (డీలర్), ఏడుకొండలు, మాజీ గ్రామ పెద్ద, కే శ్రీనివాస్ టీవీ మెకానిక్ మూలగూడెం గ్రామం, రాయుడు సత్యనారాయణ గుత్తులవారిపాలెం, కొప్పుశెట్టి చంద్రరావు, మట్టపర్తి చంద్రరావు, ఎం మోహన్ రావు మూల గూడెం గ్రామం, నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కేతా శ్రీనివాస్ నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీకి సీనియర్ కార్యకర్తగా, వివిధ పదవుల్లో పార్టీకి సేవలందించారని, ఎమ్మెల్యే బండారుకు ఎల్లవేళలా అందుబాటులో వెన్నంటే ఉంటూ కార్యకర్తల కష్టాన్ని గుర్తించి పార్టీ అధిష్ఠానం శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్‌గా శ్రీనివాస్‌కు పదవి ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని నియోజకవర్గ శెట్టిబలిజ నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు సంతోషం వ్యక్తపరిచారు. కేత శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే నా కుటుంబమని, తనను నమ్మి ఈ అవకాశం కల్పిం చిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ముఖ్యమంత్రి చంద్రబాబు, పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆరు పథకాల అమలులో చంద్రబాబు విఫలం

విశాలాంధ్ర - రావులపాలెం : చంద్రబాబు నాయుడు ఐదు నెలల పాలనలో చేసింది శూన్యం అని మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సూపర్ సిక్స్ పథ కాలు ఇవ్వలేమని చెప్పకనే చెప్పారు. ఆయన అబద్ధపు సూపర్ సిక్స్ పథకా లను ఆశచూపి సీఎం అయ్యారని రావుల పాలెం వైసీపీ కార్యాలయం వద్ద జరిగిన ప్రెస్ మీట్‌లో మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. చంద్రబాబు నాయుడు ఇస్తానన్న సూపర్ సిక్స్ హామీలలో చెప్పినవి ఇవ్వకుండా ప్రజ లను మోసం చేశారు. ఇప్పుడు రాష్ట్ర ప్రజలంతా అనుకునేది నిరుద్యోగ భృతి నిల్లు, రైతన్న కుదగా, మహిళలకు 18000 మోసం, తల్లివందనానికి పంగనామా, ఫ్రీ బస్సు ప్రయాణం వట్టి మాట, గృహిణులకు గ్యాస్ మోసం మాత్రమే అని చిర్ల అన్నారు. అలాగే ఫ్రీ ఇసుక అంటూ ప్రజలను మోసం చేస్తున్నారని, మద్యం పాలసీలో చాలా అవకతవకలు జరుగుతున్నాయని ఇవన్నీ గమనిస్తున్న ప్రజలు రానున్న రోజుల్లో కచ్చితంగా బుద్ధి చెప్తారని ఆయన అన్నారు.

కలెక్టర్ షణ్మోహన్‌కు నామినేషన్ పత్రాల సమర్పణ

విశాలాంధ్ర - కాకినాడ : తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ద్రాక్షారామానికి చెందిన గంధం నారాయణ బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సహ రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి వెంకట రావు, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

అధిక దిగుబడులు సాధించాలి

విశాలాంధ్ర - ఆలమూరు : రైతులు రసాయన వినియోగాన్ని తగ్గించి అధిక పంట దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఓలేటి బోసుబాబు అన్నారు. ఆలమూరు మండలంలోని సందిపూడి, పినపళ్ల గ్రామాలలో సహాయ వ్యవసాయ సంచాలకులు కాకి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి ఓలేటి బోసుబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మండుగా గ్రామాల్లో ఉన్న ధాన్యం రాశులను ఆయన పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే రైతులకు ప్రభుత్వం ఇస్తున్న వివిధ పథకాలను తెలియజేసి ప్రస్తుతం అందిస్తున్న మద్దతు ధరను వివరించి, ఇప్పటికే గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు వ్యవసాయ అధికారిని సోమిరెడ్డి లక్ష్మీ లావణ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బ్రాంచ్ ప్రారంభం

విశాలాంధ్ర - పిఠాపురం : స్థానిక పెద్ద బజారులో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 48వ బ్రాంచ్‌ను దేవాదాయ ధర్మాదాయ శాఖ డిసి రమేష్ బాబు ప్రారంభించారు. ఆయనతోపాటు శ్రీపాద శ్రీవల్లభ మహా సంస్థానం ఈఓ సౌజన్య ఉన్నారు. ఈ సందర్భంగా విజయవాడ జోన్ జోనల్ మేనేజర్ వైద్యనాథ్ మాట్లాడుతూ పిఠాపురంలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బ్రాంచ్‌ను ప్రారంభించాలన్న కల నేటితో నెరవేరింది అన్నారు. ఈ సందర్భంగా డిసి రమేష్ బాబు మాట్లాడుతూ ఈ బ్యాంకు మహారాష్ట్ర మూలాల నుండి రావడంతో శుభ పరిణామం అన్నారు. ఈ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రతో దేవాదాయ ధర్మాదా యకు 20 సంవత్సరాలుగా అనుబంధం ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో బ్యాంకుమేనేజర్‌నందిని, సిబ్బంది ఉన్నారు.

వరద బాధితుల సహాయార్థం ఓఎన్‌జీసీ రూ.15 లక్షల విరాళం

విశాలాంధ్ర - కాకినాడ : ఇటీవల సంభవించిన వరదల కారణంగా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగిన బాధి తుల సహాయార్థం రూ.15 లక్షల విరాళాన్ని ఓఎన్‌జీసీ వారు రెడ్ క్రాస్ సంస్థ ద్వారా ప్రకటించారు. ఈ విరాళాన్ని బుధవారం ఓఎన్‌జీసీ, ఇ.ఎ, కాకినాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అను పమ్ సక్సేన, సీనియర్ హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ అన్వర్ షాదాబ్, రెడ్ క్రాస్ చైర్మన్ వైడి రామారావుతో కలిసి కలెక్టర్ షాన్ మోహన్ సగిలికి అందజేశారు.

బెల్ట్ షాపులపై దాడి

33 మద్యం బాటిల్స్ స్వాధీనం , ముగ్గురిపై కేసు నమోదు

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలో అనధికారికంగా నిర్వ హిస్తున్న మూడు బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 33 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకుని ముగ్గురిపై కేసు నమోదు చేశారు. అమలాపురం ఏఈఎస్ అమర్ బాబు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ సిబ్బంది నిర్వహించిన ఈ దాడుల్లో ఆలమూరు మండలం చెముదులంక గ్రామంలో నాగిరెడ్డి వెంకటేశ్వరరావు నిర్వహిస్తున్న బెల్ట్ షాపులు పై దాడి చేసి 18 బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు ఆలమూరు ఎక్సైజ్ సీఐ ఐడి నాగేశ్వరరావు తెలిపారు. అలాగే బడుగువానిలంకలో బోడపాటి పెంటయ్య నిర్వహిస్తున్న బెల్టు షాప్ వద్ద ఎనిమిది బాటిల్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఆలమూరు ఎక్సైజ్ సిబ్బంది ఆధ్వర్యంలో కొత్తూరు సెంటర్ వద్ద గల వీరభద్రరావు దగ్గర నుంచి ఏడు బాటిల్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. మండపేట మండలం చిన్న ద్వారపూడిలో నాటు సారా బట్టి నిర్వహిస్తున్నట్లు సమాచారం మేరకు దాడి చేసి 400 లీటర్లు బెల్లపువుటను ధ్వంసం చేసినట్లు ఈ కేసులో కాండ్రేగుల శ్రీనివాస్ పై కేసు నమోదు చేసినట్లు సీఐ నాగేశ్వరరావు తెలిపారు.

సర్పంచ్ గన్నెన బ్రహ్మాజీ మృతి

విశాలాంధ్ర - సీతానగరం : తెలుగుదేశం పార్టీలో ఎవరికి ఏ కష్టం వచ్చిన సమస్యల పరిష్కారం దిశగా ముందుండి నడిపించే రాపాక సర్పంచ్ గన్నెన బ్రహ్మాజీ ఇంక లేరు. అనారోగ్య రీత్యా రాజమహేంద్రవరం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరిన సర్పంచ్ గన్నెన బ్రహ్మాజీ చికిత్స పొందుతూ బుధవారం తుదిశ్వాస విడిచారు.ఈ విషయం తెలియడంతో బ్రహ్మాజీ కుటుంబ సభ్యులతో పాటు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ సందర్భంగా పలువురు టిడిపి నేతలు, పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ సర్పంచ్ గా,సీనియర్ టీడీపీ నేత గా ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన ఆత్మ శాంతికి చేకూరాలని ,వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కలగాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

గంగలకుర్రులో లక్ష బిల్వార్చన తులసిపూజ

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం నియోజకవర్గం, రూరల్ మండలం, గంగలకురు అగ్రహారం గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఉమా పార్వతీ సమేత వీరేశ్వర స్వామి శ్రీ దేవి భూదేవి సమేత కేశవస్వామి వార్లకు అభిషేక ములు, లక్ష బిల్వార్చన, లక్ష తులసి పూజ మహోత్సవం, అన్న సమా రాధన కార్యక్రమానికి హాజరై స్వామివారి దివ్య దర్శనం చేసుకొని అన్నప్రసాదం స్వీకరించిన్న రాష్ట్ర తెలుగుపార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ఈ కార్యక్రమంలో అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన అల్లాడ స్వామి నాయుడు, మున్సిపల్ కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గ, అమలాపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోణం సత్తిబాబు, బులియన్ మార్కెట్ మాజీ అధ్యక్షులు చింతలపూడి సతిబాబు, పి గన్నవరం టీడీపీ నాయకులు రవణం రాము, అక్కల సత్తిబాబు, అడపా వెంకటేశ్వరరావు(బాబ్జి) తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరంలో సప్తాహ మహోత్సవం ప్రారంభం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : మండలంలోని ధర్మవరంలో శ్రీ రాజరాజేశ్వరి దేవి సమిత కాశి విశ్వేశ్వర స్వామి ఆలయం వద్ద బుధవారం తృతీయ సప్తాహం మహోత్సవ కార్యక్రమాన్ని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత ముదునూరి మురళీకృష్ణ రాజు ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అలాగే మండలంలోని ధర్మవరం, రాచపల్లి గ్రామాల్లో మురళి రాజు పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీను, ఎంపీటీసీలు జువ్వల బాబులు, నాని పల్లి చంటి, కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరావు, జువ్వల దొరబాబు, మాగాపు శివ, పెద్దిరెడ్డి నాని బాబు తదితరులు పాల్గొన్నారు.

2025-26 సంవత్సరానికి రైతులకు రుణ పరిమితులను ప్రతిపాదించాలి

కలెక్టర్ షణ్మోహన్ సగిలి

విశాలాంధ్ర - కాకినాడ : వ్యవసాయ అనుబంధ రంగాల్లో పెట్టుబడి, ఉత్పాదక వ్యయం, ఇన్ పుట్ ధరల పెరుగుదల వంటి అంశాల ఆధారంగా 2025-26 సంవత్సరానికి రైతులకు అందించే రుణ పరిమితులను ప్రతిపాదించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టెక్నికల్ కమిటీ (డీఎల్టీసీ-2025-26) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యాన, పట్టు, పాడి, మత్స్య కార్యకలాపాలు చేపట్టే రైతులకు ఉత్పాదక వ్యయం, రాబడులు ఆధారంగా బ్యాంకుల ద్వారా అందించే రుణపరిమితులను జిల్లా అధికారులు కమిటీకి వివరించారు. ఉత్పాదక వ్యయంలో కనీసం 60 శాతం పంట రుణాలుగా అందించేందుకు ఆయా అంశాల క్రింద స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పరిమితులను కమిటీ నిర్ణయించింది. జిల్లాలో రైతులు పండించే వ్యవసాయ ఇతర వాణిజ్య పంటలకు, మత్స్య రంగంలో రొయ్యలు, చేపలు సాగుకు గత ఏడాది నిర్వహించిన పెట్టుబడి మొత్తాలను ఈ సంవత్సరం యథాతథంగా ఆమోదించారు. పశు సంవర్ధక శాఖ ద్వారా పశు కేసీసీ లబ్ది దారులకు పాడి గేదెలకు 30వేల రూపాయలు, పాడి ఆవులకు 25వేలు వర్కింగ్ క్యాపిటల్‌గా నిర్ణ యించారు. కమిటీ నిర్ణయించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పరిమితుల ప్రతిపాదనలను రాష్ట్ర కమిటీ ఆమోదా నికి పంపాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో డీసీసీబీ సీఈవో ఆర్‌వీ నరసింహరావు, వ్యవసాయ శాఖ జేడీ ఎన్ విజయ్ కుమార్, పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్ సూర్యప్రకాశరావు, మత్స్య శాఖ జేడీ కరునాకర్, సరికల్చర్ డీడీ బి గీతారాణి, హార్టికల్చర్ అధికారిణి కె శైలజ, ఎస్బీఐ డిప్యూటీ రీజనల్ హెడ్ నారాయణ, లీడ్ బ్యాంక్ అధికారులు, ఇతర బ్యాంకుల అధికారులు, అభ్యుదయ రైతులు ఆర్ నవీన్ కుమార్, కె మంగరాజు, డీసీసీబీ బ్యాంకు జీఎం పీ ప్రవీణ్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

కలెక్టర్ మహేష్‌కుమార్

విశాలాంధ్ర - అమలాపురం : ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్ని కలు శాంతి యుత వాతా వరణంలో పార దర్శకం గా సజావుగా నిర్వహిం చడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ వంతు సహకారం అం దించాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ కోరారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా స్థాయి రాజకీయ పార్టీల ప్రతి నిధులతో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబం ధించి టీచర్ ఓటర్లు, ఎన్నికల షెడ్యూలు, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, పోలింగ్ కేంద్రాలలో వసతులు కల్పన వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ఈ నెల 18వ తేదీతో ముగియనుందన్నారు. 19న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరగనుండగా, అభ్య ర్థులు నామినేషన్లు ఉపసంహరణకు చివరి తేదీ 21గా నిర్ణయించా రన్నారు. డిసెంబర్ 5వ తేదీ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారని ఆయన స్పష్టం చేశారు. డిసెంబర్ 9వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించనుండగా, ఈ ఎన్నికల ప్రక్రియ డిసెంబర్ 12తో ముగుస్తుందన్నారు.

ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - నిడదవోలు : రాజమహేంద్రవరం ప్రాంతీయ కార్యాలయం క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ అడిషనల్ ఎస్పీ అస్మ ఫర్హీన్ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగలు అత్యాచార నిరోధక చట్టంపై స్థానిక డా :బీఆర్ అంబేద్కర్ మల్టీ పర్పస్ కమ్యూనిటీ భవనంలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న అస్మ ఫర్హీన్ మాట్లాడుతూఎస్సీ ఎస్టీలపై జరుగు తున్న నేరాలు, చట్టరీత్యా వారికి కల్పిస్తున్న రక్షణ తదితర విషయా లు పై వివరించారు. ఎస్సీ ఎస్టీ చట్టాలపై అవగాహన కల్పించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమన్నారు.ఎస్సీ ఎస్టీ కేసులలో అరెస్టులు జరిగినప్పటికీ ట్రయల్ సమయంలో సరియైన సాక్ష్యాలు లేకపోవడంతో నేరస్తులకు శిక్షలు పడటం లేదని. బాధితులు, సాక్షులు కోర్టుకు వచ్చి సాక్ష్యం సరిగ్గా చెప్పాలని తెలియజేశారు.మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి మాట్లాడుతూ అంటరాని తనం, సమాజంలో అ సమానతలు తొలగాలంటే విద్య పెంపొందించుకోవడం ఒక్కటే మార్గమన్నారు. రిటైర్డ్ సీనియర్ పిపి గోపాలరావు ఎస్సీ ఎస్టీ చట్టం, స్వాతంత్ర్యం అనంతరం ప్రభుత్వం దేశం లోని అంటరానితనం నిర్మూలన, ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్, అట్రాసిటీ యాక్ట్, చట్ట పరిధిలో జరిగే నేరాలు,బాధితులు కుల ధృవీకరణ పత్రం తీసుకునే విధానం, చట్టం ఇంప్లిమెంటేషన్, స్పెషల్ కోర్టులు ఏర్పాటు, కేసులు ఎక్కువ కావడంతో తీర్పులు ఆలస్యం,ఎస్సీ, ఎస్టీల చట్టం 1989 పరిచయం అంటరానితనం. చట్టం దుర్వినియోగం, సంబంధిత అధికారికి ఫిర్యాదు చేయడం వంటి అంశాలపై సవివరంగా విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలను నివృత్తం చేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగరాజు నాయక్, ఎంపీడీవో ఎంపీడీవో. లక్ష్మీ నారాయణ. సిఐ సోమరాజు, ఎస్సైలు శోభన్ కుమార్, వీరబాబు, డిప్యూటీ తాసిల్దార్ ప్రదీప్ గద్దం రవీంద్రబాబు పాల్గొన్నారు.

రూ.78 లక్షల విలువైన 600 మొబైల్స్ రికవరీ

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లాలో అపహరణకు గురైన మొబైల్ ఫోన్ల కోసం జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ ప్రత్యేక పర్యవేక్షణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మొబి ట్రాక్ కాకినాడ పోలీస్ సేవల ద్వారా రికవరీ చేసి బాధితులకు అందజేయనున్నారు. అందులో భాగంగా కాకినాడ ఐటి కోర్ బృందం, జిల్లాలోని పోలీస్ స్టేషన్ల క్రైమ్ బృందాలు సంయుక్త కృషితో రికవరీ చేసిన సుమారు రూ.78 లక్షల విలువైన 600 సెల్ ఫోన్లను ఎస్పి కార్యాలయంలో బుధవారం ఫిర్యాదిదారులకు ఎస్పి విక్రాంత్ పాటిల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సెల్ ఫోన్ల రికవరీలో విశేషమైన కృషి చేసిన ఐటి కోర్ టీం-ఇన్స్పెక్టర్ డి దుర్గా శేఖర్ రెడ్డి, ఐటి కోర్ బృంద సభ్యులు, ఆయా పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, సిఐలు, డిఎస్పిలు, సంబంధిత సిబ్బందిని అభినందించారు. మిస్ అయిన లేదా దొంగలించబడ్డ తమ ఫోన్‌లను తిరిగి పొందడం కోసం జిల్లా ప్రజలు ఈ "వీఆఏఓ ఒతీఖఏ ఖుఏఅఖుఖు ఎాశీరీఅఎ" సేవలను ఉపయోగించుకోవడానికి "94906178 52" నంబర్ వాట్సప్‌కు హాయ్ లేదా హలో అని ఏదైనా చిన్న మెసేజ్ ఇవ్వాలని, అలా మెసేజ్ ఇచ్చిన తర్వాత వచ్చిన లింక్ నందు వివరాలు నమోదు చేయడం ద్వారా ఈ సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.

పాస్‌పోర్ట్ పోయినది

తూర్పుగోదావరి జిల్లా, చాగల్లు మండలం, చాగల్లు గ్రామం, వరికూటి శ్రీనివాస్, S/o. సుబ్బారావు అను నేను మా ఇంటినుండి కలవలపల్లి గ్రామానికి వెళుతున్న సమయంలో నా పాస్‌పోర్ట్ (L7637898) తీసుకుని వెళ్తుండగా, 15-10-2023వ తేదీన చాగల్లు నుండి కలవలపల్లి దారి మార్గమధ్యమంలో నా పాస్‌పోర్ట్ పోయినది.. కావున దొరికిన వారు ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయవలసిందిగా మనవి.

వరికూటి శ్రీనివాస్, S/o. సుబ్బారావు
సెల్ : 93918 23017

రబీలో నీటి విడుదలకు అవకాశం లేదు

పంపా ఆయకట్టులో ఆరుతడి పంటలు వేయండి : కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - కాకినాడ : పోలవరం ప్రాజెక్టును సత్వరం పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంకల్పానికి అను గుణంగా, ఈ ప్రాజెక్టులో భాగమైన పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో పంపా రిజర్వాయర్కు ఎగువన అసంపూర్తిగా ఉన్న అక్విడక్ట్ నిర్మాణాన్ని ఈ సీజనులో చేపడతామని, జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే ఇటీవల వరదల సమయంలో దెబ్బతిన్న పంపా రిజర్వాయర్ గేట్లకు ఈ సీజనులోనే మరమ్మతులు నిర్వహించి యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించేందుకు స్టేట్ డిజా స్టర్ మేనేజ్మెంట్ ఫండ్ నుండి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలైన ఈ రెండు పనులను అత్యవసరంగా ఈ సీజను లోనే నిర్వహించ వలసిన దృష్ట్యా, పంపా రిజర్వాయర్ ప్రాజెక్ట్ క్రింద ఆయ కట్టుకు ఈ రబీ సీజనులో సాగునీటి విడుదల ఉండదని జిల్లా కలెక్టర్ తెలియ జేశారు. రైతుల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని గైకొన్న నిర్ణ యానికి పంపా ఆయకట్టు రైతులందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ రబీ సీజనులో రైతులు అపరాల సాగు మాత్రమే చేపట్టాలని పంపా ఆయకట్టు రైతులను కోరుతూ, ఇందుకు అవసరమైన విత్తనాలు, సలహాలను వారికి అందించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం : ఎస్పీ

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : విద్యార్థులకు చదువుతో పాటు శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతైనా దోహదపడతాయని ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ చెప్పారు. బుధవారం ఏలూరులోని సురేష్ చంద్ర బహు గుణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులకు పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వ హిస్తున్న ఆటల పోటీలను ఎస్పీ కిషోర్ ప్రారంభించారు. ఈ పోటీలలో 100 మీటర్ల పరుగు పందెం, వాలీబాల్, లాంగ్ జంప్ , షాట్ పుట్ తదితర స్పోర్ట్స్ లో విద్యార్థిని విద్యార్థులకు పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు నవంబర్ 14 బాలల దినోత్సవంలో బహుమతి ప్రధానం చేస్తారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ కిషోర్ మాట్లాడుతూ బాలల మనోవికాసానికి, శారీరక వ్యాయామానికి ఆటలు చాలా ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటే చదువులలో కూడా ముందంజలో ఉంటారని, నిత్యం వ్యాయామానికి కొంత సమయాన్ని కేటాయించాలని సూచించారు. 20 సంవత్సరాలు పాటు కష్టపడి చదివితే 80 సంవత్సరాలు పాటు తల ఎత్తుకొని జీవిస్తారని, తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని జిల్లా ఎస్పీ కిషోర్ హితవు పలికారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్.సూర్య చంద్ర రావు, ఏఆర్ అద నపు ఎస్పి ఎన్ఎస్ఎస్. శేఖర్, ఏఆర్ డిఎస్పీ శ్రీహరి, ఆర్ఐ పవన్ కుమార్, శ్రీ సురేష్ చంద్ర బహుగుణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రధానోపా ధ్యాయు రాలు ప్రవంతి, ఆర్ఎస్ఐ నరేంద్ర, పోలీస్ అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

సంవత్సరాంతపు ఆఫర్లతో టయోటా కిర్లోస్కర్ మోటార్ కార్లు

విశాలాంధ్ర - రాజమండ్రి: టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) దాని ప్రసిద్ధ మోడల్ కార్లు గ్లాన్జా, అర్బన్ క్రూయిజర్ టైసర్, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ లలో ప్రత్యేకమైన లిమిటెడ్ ఎడిషన్ను విడుదల చేసినట్టు టొయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ బిజినెస్ హెడ్ శబరి మనోహర్ తెలిపారు. ఇటీవల విడుదల చేసిన ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్లకు అద్భుతమైన స్పందన వచ్చిన తరువాత, స్పెషల్ లిమిటెడ్ ఎడిషన్ టొయోటా జెన్యూన్ యాక్సెసరీ (టిజిఎ) ప్యాకేజీలను అందించడం ద్వారా వినియోగ దారుల కేంద్రీకృత పట్ల టొయోటా యొక్క నిబద్ధతను మరింత ముందుకు తీసుకువెళ్లిందన్నారు. స్పెషల్ లిమిటెడ్ ఎడిషన్ కాకుండా, టొయోటాగ్లాంజా, అర్బన్ క్రూయిజర్ టైసర్, రూమియన్ (సీఎస్డీ మోడల్లు మినహా)లో రూ. 1 లక్ష పైన ప్రత్యేకమైన ఇయర్ ఎండ్ ఆఫర్లను అందిస్తోందన్నారు. ఈ ప్రయో జనాలు 31 డిసెంబర్ 2024 వరకు కొనసాగుతాయన్నారు. గతంలో ప్రకటించిన గ్లాన్జా, అర్బన్ క్రూయిజర్ టైసర్, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ యొక్క ఫెస్టివల్ ఎడిషన్లకు అద్భుతమైన స్పందన లభించిందన్నారు. ప్రతి ఒక్కటి ప్రీమియం స్టైలింగ్, అధునాతన ఫీచర్ల యొక్క ప్రత్యేకమైన కలయి కను అందిస్తోందన్నారు. గ్లాన్జా, అర్బన్ క్రూయిజర్ టైసర్%డ%అర్బన్ క్రూ యిజర్ హైరైడర్ యొక్క స్పెషల్ లిమిటెడ్ ఎడిషన్ బుకింగ్లు ఇప్పుడు అన్ని టయోటా డీలర్షిప్లలో తెరవబడ్డాయని, అలాగే ఆన్లైన్లో www. toyotabharat.com లో బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు.

ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకోవాలి

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు

విశాలాంధ్ర - కాకినాడ : ఇళ్ల స్థలాల మాకు లేవని , గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలు ఇచ్చి స్థలాలు చూపిం చ లేదని మేము అందరం ఈ నెల 18న సీపీఐ ఆధ్వ ర్యంలో సచివలయాల వద్ద అర్జీల స్వీకరణకు మేము అందరం వస్తామని కాకినాడ 48 వార్డు ప్రజలు తెలి పారు. కాకినాడ జనచైతన్య, మధురానగర్ తదితర ప్రాం తాల్లో సీపీఐ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం అర్జీల స్వీకరించారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ కూటమి ఇచ్చిన మనేపేస్టోలో ఇళ్లు లేని పేదలందరికీ పట్నంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇస్తారని చెప్పారని ఆ మాట నిలబెట్టుకోవాలని మధు అన్నారు. సీపీఐ కాకినాడ జిల్లా కార్యదర్శి కే బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్ ప్రభుత్వం జనచైతన్య కాలనీ వాసుల ఇళ్ల పట్టాలు ఇచ్చారని కానీ ఇప్పటికీ స్థలం చూపించలేదని విమర్శించారు. 18న తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి టి అన్నవరం, సీపీఐ నాయకులు సుబ్బారావు, జిన్నాటవర్, అప్పయ్య మంత్ర గురుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

సారా బట్టీలపై ఎక్సైజ్ దాడులు

బెల్లపు ఊట ధ్వంసం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రత్తిపాడు ఎక్సైజ్ సర్కిల్ స్టేషన్ పరిధిలో ఏలేశ్వరం మండలం కొండ తిమ్మా పురం గ్రామంలో నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి 1200 లీటర్లు బెల్లపు ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ మాట్లా డుతూ సారా కాచిన, అమ్మిన కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. సర్కిల్ పరిధిలో అక్రమ మద్యం, సారా మాఫియాపై నిఘా ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ వంశీరామ్ , ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

గృహ నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

16న వెలుగుబంద కాలనీ సందర్శన : కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : కలెక్టరేట్ సమావేశ మందిరంలో హౌసింగ్ నిర్మాణాలు, మౌలిక సదుపాయాలు స్థితిగతుల పై సమన్వయ శాఖల అధికారులతో, హౌసింగ్ క్షేత్ర స్థాయి అధికారులతో కలెక్టర్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ, హౌసింగ్ లే అవుట్లలో ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేసేం దుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖల అధ్వర్యంలో విద్యుత్ లైన్లు, రహదారుల అభివృద్ధి, త్రాగునీరు, అవసరాలకి అనుగుణంగా నీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం మూడు అంశాల ప్రాతిపదికన పనులను చేపట్టడం, పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. గతంలో ప్రతిపాదించిన పనులను పూర్తి చేసేలా చర్యలు, కొత్తగా గుర్తించిన పనులకి ప్రతిపాదనలు పంపడం, మైనర్ పనులను సంబంధిత గ్రామ పంచాయతీ అధ్వర్యంలో చేపట్టీలన్నారు. హౌసింగ్ లే అవుట్లలో మరిన్ని ఇళ్ళ నిర్మాణాలు చేపట్టాల న్నారు. శనివారం సమన్వయ శాఖల అధికారులతో కలిసి వెలుగు బంద హౌసింగ్ లేఅవుట్ను పరిశీలించనున్నట్లు కలెక్టర్ తెలియచేశారు. ఈ సమావేశంలో ఇన్చార్జి హౌసింగ్ పిడి కెవిఎల్ శివజ్యోతి, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ బివిగిరి, విద్యుత్ సంస్థ ఎస్ఈ తిలక్ కుమార్, ఇన్చార్జి జిల్లా పంచాయతీ అధికారి నాగలత , హౌసింగ్ క్షేత్ర స్థాయి అధికారులు పాల్గొన్నారు.

రేపు కొల్లేరు పరిరక్షణ సదస్సు

విశాలాంధ్ర-ఏలూరు: కొల్లేరు సరస్సు పరిరక్షణకై సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 3:30 గంలకు ఏలూరు ఆర్ఆర్ పేటలో ఉన్న సీపీఐ ఏలూరు జిల్లా కార్యాలయం స్ఫూర్తిభవనంలో సదస్సు జరుగుతుందని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సదస్సులో సిపిఐ జాతీయ సమితి కార్య దర్శి డాక్టర్ కె.నారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యురాలు, ఏలూరు జిల్లా ఇన్చార్జి అక్కినేని వనజ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, పర్యావరణ పరిరక్షణ వేదిక నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సదస్సు లో సిపిఐ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, కొల్లేరు సరస్సు పరిరక్షణ కోరే అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కృష్ణ చైతన్య కోరారు.

పోలీసుల అదుపులో వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త

విశాలాంధ్ర - నూజివీడు : ప్రస్తుత రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితపై గత ప్రభుత్వ హయాంలో 2023 జూలై నెలలో సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన పావులూరి రాజశేఖర్ రెడ్డిని నూజివీడు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు నూజివీడు డీఎస్పీ ప్రసాద్ తెలిపారు. బుధవారం నూజివీడు సర్కిల్ కార్యాలయంలో ఆయన తన కలిసిన విలేకరులతో మాట్లా డుతూ నకిరేకల్కు చెందిన పావులూరి రాజశేఖర్ రెడ్డి గత ప్రభుత్వ పాలనలో వైసీపీ మీడియా యాక్టివిస్టుగా ఉన్నాడని గత ప్రభుత్వ పాలనలో ప్రతిపక్ష పార్టీలో నాయకురాలుగా ఉన్న ప్రస్తుత హోం మంత్రి వంగలపూడి అనిత పై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టడంతో అప్పట్లో నూజివీడు కు చెందిన స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు నూజివీడు రూరల్ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు వైఎస్ఆర్పీ నేత అంబటి రాంబాబు సంరక్షణలో ఉన్న వైఎస్ఆర్పీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ పావులూరి రాజశేఖర్ రెడ్డిని అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.

నేటి నుంచి కేన్సర్ పరీక్షలు

గోడ పత్రిక ఆవిష్కరణలో కలెక్టర్ నాగరాణి

విశాలాంధ్ర - భీమవరం : నవంబర్ 14వ తేదీ నుండి ఇంటింటికీ వైద్య సిబ్బంది వచ్చి క్యాన్సర్ పరీక్షలు నిర్వహించను న్నారని, కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్లో ఎన్.సి.డి- 3.0 గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర క్యాన్సర్ స్క్రీనింగ్ ద్వారా ఇంటింటికీ రక్తపోటు, మధుమేహం, నోరు, బ్రెస్ట్, గర్భసంచి ముఖద్వారం పరీక్షలు ప్రారం భించనున్నట్టు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఎమ్. ఏ. హెచ్. పి, ఏ. ఎన్. ఎమ్., ఆశా వర్కర్లు 9 నెలల పాటు సర్వే చేసి స్క్రీనింగ్ పరీక్షలు చేస్తారని కలెక్టర్ తెలిపారు. అసాధారణ కేసులను వైద్యాధికారులు పరీక్షించి అనుమానితులను మంగళ శుక్ర వారాలలో జిల్లా కేంద్ర ఆసుపత్రికి రిఫర్ చేస్తారని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమము పై ప్రజల్లో పూర్తి అవ గాహన కల్పించాలని సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ల సహాయ సహకారాలతో ప్రతి ఒక్కరూ ఈ పరీక్షలు చేసుకొని కాన్సర్ బారిన పడకుండా ముందు జాగ్ర త్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్య శాఖా ధికారి డాక్టర్ డి. మహేశ్వర రావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ దేవ సుధా లక్ష్మీ, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్మింగ్ మ్యానేజ్మెంట్ ఆఫీసర్, ఎన్. సి. డి. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సి.హెచ్. ధనలక్ష్మి, ఐ.సి. డి. ఎస్ పి. డి. సుజాత రాణి, ఇతర అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు ఆరోగ్య బీమా

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోన సీమ జిల్లాలో ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాలు, అనాథ ఆశ్రమాల్లో నివసిస్తున్న సుమారు 7,650 మంది విద్యార్థులు, అనాథలకు ఆరోగ్య భీమా కల్పన కోసం ఐసిఐసిఐ లాం బార్డ్ హెల్త్ ఇన్సూరెన్స్తో ఒప్పందం కుదిరిందని జిల్లా కలెక్టర్ మహేష్కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో బీసీ, ఎస్సీ సంక్షేమ అధికారులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధి కారులు, చిన్నారుల వైద్య నిపుణులతో సమా వేశం నిర్వహిం చి ఆరోగ్య భీమా అమలు విధి విధానాలు గూర్చి చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ప్రస్తుతం గుర్తించిన వ్యాధులే కాకుండా వసతి గృహ సంక్షేమ అధికా రుల ద్వారా పిల్లలకు సంక్రమించే మరిన్ని వ్యాధులను గుర్తించి ఆరోగ్య బీమా జాబితాలో చేర్చాలని జిల్లాస్థాయి అధికారులను ఆదే శించారు. జిల్లాలో ఉన్న 55 సంక్షేమ వసతి గృహాలు, జూనియర్ కళాశాల విద్యార్థుల ఆరోగ్య భద్రతకై ఐసిఐసిఐ లాంబార్డ్ ఆరోగ్య బీమా సదుపాయం కల్ప నకు చర్యలు వేగవంతం చేశామన్నారు. డేటా, ఆధార్ కార్డు వివరాల ఆధా రంగా ఆసుపత్రి యాజమా న్యం వారికి నిర్వ హించిన చికిత్సలకు సంబం ధించిన కేషితు ప్రకారం వైద్య చికిత్సల నిర్వహణ బిల్లులను హెల్త్ ఇన్సూరెన్స్ కం పెనీ వెబ్సైట్లో పొందుపరు స్తారని అన్నారు, బిల్లుల సంబంధించిన నిధులను నెట్వర్క్ ఆసుపత్రులకు చెల్లిస్తారని అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని ఎం ఝాన్సీరాణి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని పి జ్యోతి లక్ష్మి దేవి, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి టీ ఎస్ ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయ అధికారి డాక్టర్ కార్తీక్, చిన్నారుల వైద్య నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సహస్ర చండీ యాగం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఆవరణలోని ఆధ్యాత్మిక ప్రాంగణంలో జరుగుతున్న శ్రీ సహస్ర చండీ యాగం రెండవ రోజు ఉదయం 6:55 గంటల నుంచి శ్రీ సాయి కోటి నామ లిఖిత మహాయజ్ఞ స్థూపం ఏర్పాటు చేశారు. విద్యార్థుల అందరూ తాము రాసిన సాయి కోటి రచన పుస్తకాల స్థూపంలో ఉంచడం జరిగింది. చతుర్వేద పారాయణ పురస్సర, రుద్రాభిషేకం, చండీ హోమం, చండీ పారాయణ, నీరాజనం మంత్రపుష్పం తదితర కార్యక్రమాలతో ఆదిత్య ప్రాంగణం వేద ఘోషతో మార్మోగినది. ఈ కార్యక్రమంలో ఆదిత్య యాజమాన్యం, కుటుంబ సభ్యులు డా నల్లమిల్లి శేషా రెడ్డి దంపతులు, డా నల్లమిల్లి సతీష్ రెడ్డి దంపతులు, ఆదిత్య సిబ్బంది, భక్తులు పాల్గొని అమ్మ దర్శనం చేసుకున్నారు.

అన్నసమారాధన

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం కృష్ణం పాలెంలో శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర పంచాయతన ఆలయం వద్ద బుధవారం భారీ స్థాయిలో అన్న సమారాధన జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు అమ్మవారికి కుంకుమ పూజలు జరిగాయి. ఆలయ అర్చకులు బాదంపూడి పాపారావు తెల్లవారుజామున మూడు గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు వివిధ పూజా కార్యక్రమం నిర్వహించారు. రాజమహేంద్రవరం మాజీ ఎంపీ మార్గాని భరత్, రామ్ గోపాలపురం మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణంపాలెం గ్రామానికి చెందిన తేతల శ్రీనివాసరెడ్డి అన్న సమారాధన ఏర్పాటు చేశారు. దాదాపు మూడు వేల మంది భక్తులు దైవ దర్శనం చేసుకుని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ పాలెం గ్రామ ప్రముఖులు తేతల శ్రీనివాసరెడ్డి, సత్తిసాయి ఈశ్వర్ రెడ్డి, సత్తి జగదీశ్వర్‌రెడ్డి, కడలి ఐమావతి, బిక్కిన నాగరాజు, గ్రామ ప్రముఖులు, కృష్ణ పాలెం, రామన్నపాలెం, దుమ్మంతున గూడెం, దేవరపల్లి గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు.

క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు

విశాలాంధ్ర-భీమడోలు: క్రమశిక్షణతో చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించడం ఖాయమని మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ఉమ్మడి జిల్లా కెరియర్ గైడెన్స్ కమిటీ చైర్ పర్సన్ కోడూరి రాధాపుష్పావతి అన్నారు. బుధవారం భీమడోలు హైస్కూలులో పదవతరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. టెన్త్ పరీక్షలకు ఏ విధంగా సంసిద్ధత కలిగి ఉండాలి, ఉత్తీర్ణత అనంతరం అందుబాటులో ఉన్న కోర్సులు, నైతిక విలువలతో కూడిన విద్య తదితర అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండల చైర్‌పర్సన్ గుల్లా నూకరాజు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా కెరీర్ గైడెన్స్ జిల్లా డైరెక్టర్ తుమ్మల ఉమామహేశ్వరరావు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. తొమ్మిదవ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, డిక్షనరీలు, జ్ఞాపికలను అందించారు. మానవతా భీమడోలు మండల శాఖ అధ్యక్షులు గుడివాడ సీతారామాంజ నేయులు, కెరియర్ గైడెన్స్ డైరెక్టర్లు కటారి శారదాదేవి, త్రిపురా రమేష్, కొత్తా సత్యనారాయణమూర్తి, ఉన్నమట్ల సత్యనారాయణ, పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం : ఎంపీ

విశాలాంధ్ర -భీమడోలు: కార్యకర్తల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యపడుతుందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ తెలిపారు. భీమడోలు మండలం ఆగడాలలంకలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుతో కలిసి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఆగడాలలంక ప్రధాన కూడలిలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎంపీ మహేష్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్నారని తెలిపారు. టీడీపీ సభ్యత్వ నమోదు ద్వారా అనేక ప్రయోజనాలు పొందే అవకాశం ఉందని ఎంపీ మహేష్ కుమార్ పేర్కొన్నారు. రూ.100 సభ్యత్వంతో రూ.5లక్షల బీమా సౌకర్యాన్ని తెలుగుదేశం పార్టీ కల్పిస్తుందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. బీమా సదుపాయంతో పాటు విద్య, వైద్యం వంటి సదుపాయాలు పార్టీ కల్పిస్తుందని ఎంపీ మహేష్ కుమార్ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తల బలం అని, సార్వత్రిక ఎన్నికల్లో ప్రాణాలు అడ్డుపెట్టి కార్యకర్తలు పార్టీని గెలిపించారని ఎంపీ మహేష్ కుమార్ కొనియాడారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అధినేత చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో ఏలూరు పార్లమెంటు పరిధిలో అత్యధిక సభ్యత్వాలు పూర్తి చేయాలని ఎంపీ మహేష్ కుమార్ సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యూమోనియాపై అవగాహన

విశాలాంధ్ర -భీమవరం: చిన్నారుల్లో న్యూమోనియా కేసులను తగ్గించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. నేబిలైజ్ న్యూమోనియా అవగాహన గోడ పత్రికలను కలెక్టర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 12 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఇంటింటికీ వెళ్లి 0-5 సంవత్సరాల పిల్లలో న్యుమోనియా లక్షణాలను గుర్తించి వైద్యం అందే ఏర్పాటు చేయాలన్నారు. న్యుమోనియా నుంచి సురక్షితముగా ఉండాలంటే బిడ్డను వెచ్చగా ఉంచాలని, శుభ్రమైన తాగు నీరు ఆహారం వ్యక్తిగత పరిశుభ్రతపాటించాలని, పుట్టిన వెంటనే ఒక గంట లోపు ముర్రు పాలు తాగించి, మొదటి ఆరు నెలలు కేవలం తల్లి పాలనే పట్టించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి. మహేశ్వర రావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ దేవ సుధా లక్ష్మీ, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్మింగ్ మ్యానేజ్మెంట్ ఆఫీసర్ డాక్టర్ సి.హెచ్. ధనలక్ష్మి, ఐ. సి. డి. ఎస్ పి. డి. సుజాత రాణి, ఇతర అధికారులు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

దాళ్వాసాగులో రైతులకు శిక్షణ తప్పనిసరి

విశాలాంధ్ర - రాజానగరం : ప్రస్తుత దాళ్వా సాగులో బీమా రైతులకు ధీమా అని మండల వ్యవసాయ శాఖాధికారి ఎస్ కె ఇమామి ఖాసిం అన్నారు. మండలంలోని మల్లంపూడి, ముక్కినాడ గ్రామాల్లో బుజువారం జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పంటల బీమా ప్రయోజనాల గురించి ఏవో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాళ్వా(రబీ) సాగులో రైతులు తప్పనిసరిగా ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన బీమాను చేయించుకోవాలని కోరారు. ప్రకృతి వైపరీత్యాలతో పంటకు ఏమైనా హాని కలిగితే రైతుకు బీమా ద్వారా వచ్చే పంట నష్ట పరిహారం చేదోడుగా నిలుస్తుందని చెప్పారు. బీమా ప్రీమియం దాళ్వాకి సంబంధించి ఒక ఎకరానికి వరి పంటలో 42 వేలు బీమాకి ప్రీమియం రు:630, డిసెంబర్ 31, మినుము పంటలో 20 వేలు బీమాకి ప్రీమియం 300 డిసెంబర్ 15, మొక్కజొన్న పంటలో 36 వేలు బీమాకి ప్రీమియం 540 ఆఖరి డిసెంబర్ 15. కడితే సరిపోతుందని చెప్పారు. ఈ సువర్ణ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు. గడువు తేదీలోపు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ శాఖ సిబ్బంది డి.జ్యోతి,బి.శేఖర్, నాయకులు కవల శ్రీరాములు, భీమరాజు, ఎస్.శ్రీను పాల్గొన్నారు.

ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రతిష్ఠ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలంలోని లింగంపర్తి గ్రామంలో గల శ్రీ పార్వతీ భోగేశ్వర స్వామివారి ఆలయంలో ద్వాదశి జ్యోతిర్లింగాలను శ్రీ వివేకానంద సేవా సమితి సభ్యులు, శ్రీ లలితా మాతృమూర్తుల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసంలో ద్వాదశి జ్యోతిర్లింగాలను ప్రతిష్ఠించడం చాలా సంతోషకరమైన విషయమని, ఆ పరమశివుని ఆశీస్సులవల్లే ఈ జ్యోతిర్లింగాలను ప్రతిష్ఠించగలిగామన్నారు. అంతేకాకుండా ఈ జ్యోతిర్లింగాలకు మంగళవారం హోమాలు, ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకం నిర్వహించి జ్యోతిర్లింగాలను ప్రతిష్ఠించడం జరిగిందన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో వివేకానంద సేవా సమితి, శ్రీలలిత మాతృమూర్తుల ఆధ్వర్యంలో అనేక భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ద్వాదశ జ్యోతిర్లింగాల కార్యక్రమంలో మైరాల నాగేశ్వరరావు, పంతం పద్మనాభం, బుగతా సుగుణ, అడపా శివప్రసాద్, పాటోలు దేవి, శ్రీలలిత మాతృమూర్తి సంఘ సభ్యులు, భగవత్ భక్తులు, ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర - బిక్కవోలు : రైజింగ్ హ్యాండ్స్ ఫర్ హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనపర్తి భవితా సెంటర్లోని దివ్యాంగ పిల్లలకు పౌష్టికాహార పదార్థాలు, ఇతర నిత్యావసరాలు పంపిణీ చేశారు. బుధవారం అనపర్తికి చెందిన చిర్ల విజయ్ మోహన్‌రెడ్డి, సుకాంతి దంపతుల కుమారుడు రామ్ కార్తీక్ రెడ్డి, సాయి రుత్విక్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా ఇంకా రామవరం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు 25 కేజీల బియ్యం, ఆయిల్ ప్యాకెట్లు తదితర నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - అనపర్తి : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఈనెల 14 నుంచి 20 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అనపర్తి శాఖా గ్రంథాలయ నిర్వాహకులు జి అభిలాష్ తెలిపారు. బుధవారం అభిలాష్ మాట్లాడుతూ 14న గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమం, బాలల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 15న పుస్తక ప్రదర్శన, మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన, 16న గ్రంథాలయ ఉద్యమ ప్రముఖులను స్మరించుకోవడం, 17 కవి సమ్మేళన, రచయితల సందేశాలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 18 న విద్యార్థులకు వివిధ పోటీలు, 19 మహిళలకు ముగ్గులు, అల్లికలపై పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 20న ముగింపు సందర్భంగా పోటీలో గెలుపొందిన విజేతలకు అతిథుల చేత బహుమతి ప్రధాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ నిర్వాహకుడు జి అభిలాష్ తెలిపారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-ఆలమూరు : మండలంలోని బడుగువానిలంక గ్రామంలో కొత్తూరు రామాలయం వద్ద బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరాన్ని ట్రస్ట్ చైర్మన్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ బూసి విద్యా ప్రసన్న ప్రారంభించారు. రాజమండ్రి డెల్టా హాస్పిటల్, గౌతమి నేత్రాలయ, రమాడెంటల్, మోహన్ దయాబెటిస్ వంటి ప్రైవేటు ఆసుపత్రి సిబ్బంది వైద్య సేవలను అందించారు. సుమారు 170 మంది రోగులు ఈ సేవలను ఉపయోగించుకున్నారు. ఉచితంగా మందులు, కళ్లజోళ్ళు అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి, పేదలకు వైద్యసేవలు అందిస్తున్న ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ బృందాన్ని స్థానికులు అభినందించారు. డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ పవన్ కుమార్, డా॥ కే వర్ధన్, డాక్టర్ నరసింహమూర్తి, డాక్టర్ శృతి, పలువురు నేతలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - రాజానగరం : గత కొన్నేళ్లుగా గ్రామాల్లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని, దానిలో భాగంగా జనవాణి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నామని జనసేన పార్టీ నా సేన నావంతు కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి అన్నారు. మండలంలోని కొత్త వెలుగుబంధ గ్రామంలో బుధవారం జరిగిన జనవాణికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అర్జీలు అందించారు. ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాజానగరం ఎమ్మెల్యే బత్తులబలరామకృష్ణ ముందుకు వెళ్తున్నారని చెప్పారు. అనంతరం ఇల్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, వీధి లైట్లు, పంటలు దెబ్బతిన్న రైతులు, రోడ్లు డ్రైనేజీ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రాలు అందజేశారు. ఎన్డీఏ కూటమి నాయకులు పేపకాయల విష్ణు, దేశాల శ్రీను, తోట రామకృష్ణ, నాతిపాం జాన్, ద్వారంపూడి నాగ మునేశ్వ రావు, యువకుల చిట్టిబాబు,అరిగేలా రామకృష్ణ పాల్గొన్నారు.